జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 173 | హైదరాబాద్, సెప్టెంబరు 04 సోమవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00



## భారత్‌లో ఎక్కడైనా జీ 20 సమావేశాలు నిర్వహిస్తాం..


**జీ-20 సమావేశాలపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు**

భారత్‌లో ఎక్కడైనా సమావేశాలు నిర్వహిస్తామంటూ.. జీ-20 సమావేశాలపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ అభ్యంతరాలను తిప్పికొట్టారు ప్రధాని మోదీ. తమ ప్రభుత్వ తొమ్మిదేళ్ల హయాంలో దేశ ఆర్థిక వృద్ధి రాజకీయ స్థిరత్వం "సహజమైన ఉప ఉత్పత్తి" అని అభివర్ణించిన ప్రధాని మోదీ, 2047 నాటికి భారతదేశం అవినీతి, కులతత్వం. కులతత్వం లేని అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మతతత్వం.. దానికి ఆస్కారం ఉండదన్నారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించే ప్రయత్నంలో, ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ప్రతి దేశం తీసుకున్న చర్యలను పోల్చడానికి వీలుగా కేంద్ర బ్యాంకులు విధాన వైఖరి గురించి సకాలంలో. స్పష్టమైన సమాచారాన్ని అందించాలని గత వారం పీటీఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ అన్నారు. దేశాలపై ప్రతికూల దుష్ప్రభావాలు ఉండకూడదన్నారు ప్రధాని మోదీ.

# ఆర్థిక విషయాల పట్ల రాష్ట్రాలు జాగ్రత్తగా ఉండాలి

## ప్రధాని మోదీ హెచ్చరిక

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక క్రమశిక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన హెచ్చరికలు జారీ చేశారు. బాధ్యతారహిత ఆర్థిక విధానాలు.. ప్రజాకర్షక చర్యలు ఇచ్చే రాజకీయ ప్రయోజనాలు అనేవి కేవలం స్వల్పకాలమేనని అన్నారు. దీర్ఘకాలంలో మాత్రం ఆ రాష్ట్రాలు సామాజిక, ఆర్థికపరంగా భారీ ముల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జీ20 సదసస్సు జరగనున్న వేళ ప్రధాని మోదీ పీటీఐ వార్తాసంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. అంతర్జాతీయ రుణసంక్షోభంపై అడిగన టువంటి ఒక ప్రశ్నకు ఈ విధంగా సమాధానమనిచ్చారు. అయితే దేశంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. వివిధ రాష్ట్రాల్లో పలు రాజకీయ పార్టీలు ప్రజలను ఆకర్షించే పథకాల హామీలు ఇస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశమైంది.



చీఫ్ సెక్రటరీల జాతీయ సదస్సుతో పాటు వివిధ వేదికలపై కూడా ఆయన ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. బాధ్యతారహితంగా ఆర్థిక విధానాలను, ప్రజాకర్షక కార్యక్రమాలను స్వల్ప కాలంలో రాజకీయంగా ఫలితాలు ఇస్తాయని చెప్పారు. కానీ అవి దీర్ఘకాలంలో ఆర్థిక మూల్యానికి దారితీస్తాయని అన్నారు. ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న దేశాలు లేదా ఇప్పటికే వాటి నుంచి బయటపడిన దేశాలు.. తమ దేశాల్లో ఆర్థిక క్రమశిక్షణకు అధ్యతికంగా ప్రాధాన్యం ఇవ్వడం ప్రారంభించాయని అన్నారు. అందుకే పలు రాష్ట్రాలు కూడా ఈ విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నా అని స్పష్టం చేశారు. మరోవైపు ఇండియా అభివృద్ధిని ఎన్నో దేశాలు నిశితంగా పరిశీలన చేస్తున్నాయని.. ప్రధాని మోదీ అన్నారు. అలాగే సంస్కరణలు, వాటి అమలు, మార్పు.. ఆధారిత రోడ్‌మ్యాప్ వల్లే ఇది సాధ్యమవుతుందని చెప్పారు.

# ధూమ్ దాం దావత్ లు

## ఇకపై సర్కారు వారి మటన్ షాపులు

## గవర్నమెంట్ బిర్యాని కూడా..

హైదరాబాద్: తెలంగాణ అంటేనే ధూంధాం దావతులకు ఫేమస్. ఇక నాన్ వెజ్ విషయంలో తెలంగాణలో వినియోగం చాలా ఎక్కువ. అందులోనూ మటన్ వినియోగం గురించి చెప్పాల్సిన అవసరం లేదు. సండే వస్తే చాలు ప్రతి మటన్ షాప్ ముందు పెద్ద క్యూలైన్లు కనిపిస్తాయి. మరోవైపు ప్రభుత్వం కూడా గొర్రెల పెంపకంపై దృష్టి పెట్టి లక్షల గొర్రెల యూనిట్లను ఉచితంగా పంచింది. గతంలో తెలంగాణకు మటన్ ఇంపోర్ట్ అయ్యేది. ఇప్పుడు ఎక్స్పోర్ట్ కూడా అవుతుంది. అయితే ఇంత జరుగుతున్న మాంసం ధర మాత్రం రోజు రోజుకూ పెరుగుతుంది. మధ్యతరగతి జీవులకు మటన్ అందకుండా పోయే పరిస్థితి కనిపిస్తుంది. దీంతో తెలంగాణ ప్రభుత్వం మటన్ క్యాంటీన్లను తెరిచేందుకు సిద్ధమైంది. షిప్ అండ్ గోట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ మటన్ క్యాంటీన్లు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఫిషరీస్ డిపార్ట్మెంట్ నుంచి ఫిష్ క్యాంటీన్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తుంది. ఇది మాసబ్ ట్యాంక్ లో ఉన్న ఫిష్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో మొదటగా మటన్ క్యాంటీన్ వచ్చే నెలలో ప్రారంభం కానుంది. ఆ తర్వాత జిల్లా కేంద్రాల్లో, హైదరాబాదులో వివిధ ప్రాంతాల్లో తెలంగాణ మటన్ క్యాంటిన్లు ప్రారంభం కానున్నాయి. మటన్ బిర్యానీ, మటన్ కర్రీ, మటన్ ఫ్రై, తో పాటు మాంసాన్ని కూడా ఈ క్యాంటీన్లో విక్రయించనున్నారు. బయట ప్రైవేట్ మార్కెట్ కంటే తక్కువ ధరలో ఇక్కడ మటన్ ఉత్పత్తులు లభిస్తాయి. దీంతోపాటు గొర్రెల పెంపకం దారులకు కూడా ఈ మటన్ క్యాంటీన్లకు అనుసంధానం చేసి నేరుగా ఉత్పత్తులు విక్రయించుకునేలా లింక్ చేయబోతున్నారు.



## త్వరలో ప్రారంభం కానున్న ఓఆర్ఆర్ సైకిల్ ట్రాక్..

హైదరాబాద్ : ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పర్యావరణహితంగా ఓఆర్ఆర్ వెంట సోలార్ రూఫ్ టాప్ సైకిల్ ట్రాక్ నిర్మాణం పూర్తికావచ్చం దని.. హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ డాక్టర్ ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం రోజున ఐటీ కారిడర్‌లోని నానక్‌రాంగూడ నుంచి తెలంగాణ పోలీస్ అకాడమీ వరకు నిర్మించినటువంటి సోలార్ రూఫ్ టాప్ సైకిల్ ట్రాక్ నిర్మాణం విశిష్టతకు సంబంధించిన విషయాన్ని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ సీజీఎం రవీందర్‌తో కలిసిమీడియాతో మాట్లాడారు.

## జమిలి ఎన్నికలంటే రాష్ట్రాలపై దాడి చేయడమే: రాహుల్ గాంధీ




న్యూఢిల్లీ : జమిలి ఎన్నికల ప్రతిపాదనపై కాంగ్రెస్ అగ్రనేత, ఆ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. ఒక దేశం, ఒకే ఎన్నిక అంటే అది రాష్ట్రాలపై దాడిగా ఆయన అభివర్ణించారు. ఇండియా, అదే భారత్ అంటే రాష్ట్రాల సమాహారం..ఒక దేశం. ఒకే ఎన్నిక ఆలోచన అంటే అది ఐక్యత సహా అన్ని రాష్ట్రాలపై దాడి అని రాహుల్ ఆదివారం ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కమిటీలో రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేకు చోటు కల్పించకపోవడాన్ని రాహుల్ ఆక్షేపించారు. ఖర్గే స్థానంలో మాజీ విపక్ష నేత గులాం నబీ ఆజాద్‌ను ఈ కమిటీలో సభ్యుడిగా చేర్చారు.ఇంకా ఈ కమిటీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, మాజీ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారి సభ్యులుగా ఉన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలు, మున్సిపాల్టీలు, పంచాయతీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడాన్ని పరిశీలిస్తూ సాధ్యమైనంత త్వరలో నివేదిక సమర్పించాలని ఎనిమిది మంది సభ్యులతో కూడిన కమిటీని ప్రభుత్వం శనివారం నియమించింది.

## హైదరాబాద్ వేదికగా సిడబ్ల్యూసి సమావేశాలు



హైదరాబాద్: తెలంగాణ ఎన్నికలపై కాంగ్రెస్ అగ్ర నాయకత్వం దృష్టి సారించింది. ఎన్నికల సమరశంఖాన్ని పూరించేందుకు ముహుర్తాన్ని ఖరారు చేసింది. అందులో భాగంగా హైదరాబాద్ వేదికగా రెండు రోజుల పాటు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 16, 17న హైదరాబాద్ లో జరిగే సిడబ్ల్యూస సమావేశాల్లో సోనియా గాంధీ , మల్లిఖార్జున ఖర్గే ,రాహుల్, ప్రియాంక గాంధీలు సహ పార్టీ అగ్ర నాయకులంతా పాల్గొంటారు. ఇక తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. విలీన దినోత్సవాన్ని పురస్కరించుకుని అదే రోజు..సోనియాగాంధి ముఖ్యఅతిథిగా భారీ బహిరంగ సభను ప్లాన్ చేస్తున్నారు. దీంతో పాటు ప్రతి నియోజకవర్గంలో పార్టీ నేత పర్యటించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాంగ్రెస్ సీఎంలు, మంత్రులు మొదలుకుని సీనియర్ నేతలు ఒక్కో నియోజకవర్గంలో పర్యటించి.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తారు. తద్వారా తెలంగాణలో తప్ప దేశంలో ఎక్కడ సంక్షేమ పథకాలు అమలు కావడం లేన్న గులాబి నేతల ప్రచారానికి చెక్ పెట్టవచ్చని కాంగ్రెస్ అంచనా వేస్తుంది. రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్?లలో కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు వివరించనున్నారు.రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు, అక్కడి అవసరాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయనే విషయాన్ని తెలంగాణలో ప్రచారం చేస్తే..ప్రజలు కాంగ్రెస్ ను ఆదరిస్తారన్న నమ్మకంతో కాంగ్రెస్ ఉంది.



# గ్రామ కంఠ స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతివ్వాలి

## అఖిలపక్ష పార్టీల నాయకుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



బోనకల్, సెప్టెంబర్ 3 ప్రజాపాలన ప్రతినిధి:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహం ఏర్పాటు నిర్వహణ సాధన కమిటీ ఆధ్వర్యంలో గోవిందాపురం ఎల్ గ్రామంలో ఆదివారం అఖిలపక్ష రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం కమిటీ సభ్యులు జెట్టం కిరణ్, అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు మాదినేని వీరభద్రం, కారంగుల చంద్రయ్య, మాట్లాడుతూ.... గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం మా వంతు సహకారం సహాయం అందిస్తామని మీరు చేస్తున్న కార్యక్రమానికి మా పార్టీ ఎప్పుడు మద్దతుగా ఉంటుందని గ్రామ కంఠం భూమిలో విగ్రహం ఏర్పాటుకు నాకు ఎటువంటి అభ్యంతరం లేదని మద్దతు తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు యం గిరి, మాట్లాడుతూ... ప్రభుత్వ గ్రామ కంఠస్థలంలో విగ్రహం ఏర్పాటు చేయటానికి మా పార్టీ తరఫున ఎల్లవేళలా అండగా ఉంటామని అవసరమైతే ప్రజా ఉద్యమానికి సిద్ధంగా ఉంటామని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాట కోసం స్థలం కేటాయించాలని అధికారులకు తెలియజేసినప్పటికీ సరైన రీతిలో స్పందించలేదని ఆర్ఐ, సర్వేరు సర్వే చేయడానికి వచ్చి సర్వే చేయకుండా పోవడం దారుణమైన విషయం అన్నారు. తక్షణమే పై అధికారులు కలగజేసుకొని సమస్యను పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ టిపి బోనకల్ మండల నాయకులు ఇరుగు జ్ఞానేశ్ మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన రచించిన రాజ్యాంగపరంగా నడుస్తున్న మనం నేడు ఆయన విగ్రహం పెట్టడానికి ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలం అడిగితే ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడం సరైనది కాదని, లేనియెడల ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఆమ్ ఆద్మీ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి గంధం పుల్లయ్య మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అవమానం జరిగితే సహించేది లేదని తక్షణమే గ్రామకంఠ భూమిని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కుల వివక్షత పోరాట సమితి మండల నాయకులు మంద సత్యానందం మాట్లాడుతూ... అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం జరిగే ఉద్యమంలో అందరు ఐక్యంగా ఉండి మన హక్కుల్ని సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు ముత్తారపు సందీప్, గడ్డిపర్తి నరేష్, మంద సతీష్, ఏసుపోగు సురేష్, కుల పెద్దలు ఇరుగు రమేష్, గడ్డిపర్తి బాబు, బిఆర్ఎస్ గ్రామ నాయకులు జట్టెం వీరబాబు, ఇరుగు నవిన్, కొత్తపల్లి రమేష్, మల్లేష్, రాజకుమార్, వల్ల రాజ్, కొరివి, ఆదాం, రవి పాపయ్య, పాపగంటి రఘు, ఆదూరి ప్రేమ కుమార్, మంద సందీప్, కొమ్ము కార్తీక్, పాల్గొన్నారు.

## మిట్టపల్లిల ముత్యాలమ్మ బోనాలు..



తల్లాడ, సెప్టెంబర్ 3 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా ముత్యాలమ్మ బోనాల ఘనంగా సమర్పించారు మొక్కులు చెల్లిస్తూ ఈ ఏడాది బాగా వర్షాలు కురవాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని ముత్యాలమ్మ తల్లికి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో మాగంటి వెంకటేశ్వర్లు, మట్ట దాయానంద్ యువసేన అధ్యక్షులు మాగంటి బలరాం ,ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు మోదుగు బలరాం, బొల్లెపోగు నాగబాబు, మేడి నాగేశ్వరరావు, నవీన్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మంట కలుస్తున్న మానవత్వం

### నిర్వీర్యం అవుతున్న కుటుంబ వ్యవస్థ
### కుటుంబ ఆదరణ కోల్పోతున్న వృద్దులు



బోనకల్, సెప్టెంబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి: ఏడు పదులు వయసులో జానెడు పొట్ట కోసం బిక్షాటన చేసుకుంటూ వారం రోజుల క్రితం మండలంలోని కలకోట గ్రామానికి వచ్చి ఇందిరమ్మ సెంటర్ దగ్గర ఉన్న పాత పంచాయతీ ఆఫీసులో రాత్రి నిద్రపోతున్న మేకల వెంకటేశ్వర్లు(70)ఆదివారం తెల్లవారుజామున మరణించారు. ఉదయమే గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా సమాచారం సేకరించిన పి సి సి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ సమాచారాన్ని ఉన్నత అధికారులకు పంచాయతీ కార్యదర్శి బి లక్ష్మి కి తెలియ చేసారు.ఆమె వచ్చి మృత దేహాన్ని పరిశీలించి వివరాల సేకరించగా మాచర్ల గ్రామానికి చెందిన మేకల వెంకటేశ్వర్లు యానాది కులస్తునిగా నిర్ధారించారు.కుటుంబ ఆధరణకు దూరమై బిక్షాటన చేసుకుంటూ కలకోట లో మరణించిన విషయాన్ని చరవాణి ద్వారా కుమారునికి తెలియజేయగా తనకు ఛార్జికి కూడా డబ్బులు లేవంటూ ముఖం చాటు చేసుకొన్న సంఘటన మనసు కలిసివేసిందని, నానాటికి కుటుంబ వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని ఆమె అన్నారు.స్థానిక ఆర్ టి సి డ్రైవర్ హిమాం సాహెబ్ స్పందించి మృతదేహాన్ని తరలిచటంలో సహాయమందించారు.సర్పంచ్ యంగల దయామణి,మండల పోలీస్ సిబ్బంది,ఆర్ కే ఫౌండేషన్ మధిర కు సమాచారం అందించగా వారు వచ్చి మధిర ప్రభుత్వం దవఖానాకు తరలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దయామణి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, మండల ఎస్ ఐ సాయికుమార్, ఏ ఎస్ ఐ లు బాలస్వామి, నాగరాజు పంచాయితీ సిబ్బంది బాబు, కిరణ్, వెంకటేశ్వర్లు, చందు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దప్రోలును పరామర్శించిన సిపిఎం నాయకులు



బోనకల్, సెప్టెంబర్ 3 ప్రజాపాలన ప్రతినిధి:సిపిఎం మండల కమిటీ సభ్యులు పెద్దప్రోలు కోటేశ్వరరావు కి ఇటీవల గుండె ఆపరేషన్ చేశారు. ఆదివారం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరావు పెద్ద బీరవల్లి గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద బీరవల్లి గ్రామశాఖ సభ్యులు ఆళ్ల ప్రసాదు, పార్టీ మాజీ కార్యదర్శి చల్లాగొండ్ల రామనరసయ్య, మాదినేని నరసింహారావు పాల్గొన్నారు.

## ఫైర్ అనుమతులు లేని విద్యాసంస్థలు, ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి: విద్యార్థి సంఘాల నాయకులు



మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 03, ప్రజాపాలన: ఫైర్ అనుమతులు లేని ప్రైవేట్ విద్యాసంస్థలు, ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రమాణాలు ఏమాత్రం పాటించకుండా, ఏ మాత్రం వసతులు లేని ఇరుకైన బిల్డింగులలో విద్యసంస్థలు, ఆసుపత్రులు అగ్నిమాపక శాఖ నుండి అనుమతులు లేకుండా స్థాపిస్తున్నారు అని అన్నారు. ఇటీవల సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ప్రమాణాలు పాటించక సికింద్రాబాద్ మహాత్మా గాంధీ రోడ్ లో ని స్పోర్ట్స్ షాపు, గోడౌన్లలో అతిపెద్ద అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడం తెలిసిందే ఇలాంటి భారీ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా హడావిడి చేసే ప్రభుత్వ అధికారులు ఆ తర్వాత సైలెంట్ అయిపోవడానికి గల కారణాలు పరిశీలిస్తే అసలు ఏమాత్రం అగ్నిమాపక శాఖ ప్రమాణాలు పాటించని బిల్డింగులకు అగ్నిమాపక క్లియరెన్స్ సర్టిఫికెట్స్ ఎలా జారీ చేస్తున్నారు అని అన్నారు. ఇరుకైన రోడ్లల్లో ఇరుకైన గదులలో ఏ మాత్రం కనీస ప్రమాణాలు కూడా పాటించని విద్యా, వైద్య సంస్థల పై పలు సందర్భాలలో అగ్నిమాపక శాఖ అనుమతులు లేకుండానే విద్యా సంస్థలను నడుపుతున్నారని లిఖిత పూర్వక ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ఇప్పటికైనా నిద్రమత్తులో ఉన్న అధికారులు ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని అగ్ని ప్రమాదాలకు అవకాశం లేకుండా అగ్నిమాపక శాఖ నియమ నిబంధనలు ప్రమాణాలు పాటించని వారి పై తనిఖీ చేసి చర్యలు తీసుకొని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పవన్ కార్తీక్ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులు చేస్తే ఊరుకునేది లేదు



కరీంనగర్ సెప్టెంబర్ 03 ప్రజాపాలన రిపోర్టర్:మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో దళిత యువకులు దొంగతనం చేశారనే నేపంతో చిత్రవధలు చేస్తూ, తీవ్రంగా కొట్టిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాంబారి కొమురయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మందమర్రి పట్టణానికి చెందిన చాకలి రాములు తన యొక్క మేకను దొంగలించరని అనే నేపంతో దళిత యువకులైన తేజ, కిరణ్ ను కాళ్లు చేతులు కట్టేసి, తలకిందులుగా వేలాడదీసి కింద మంట పెట్టి చిత్రవదలు చేస్తూ నరకం చూపిన రాములు, అతని భార్య, కుమారున్ని వెంటనే అదుపులోకి తీసుకోవాలని అన్నారు. అంతేకాకుండా ఇట్టి అవమానాన్ని భరించలేక అదృశ్యమైన కిరణ్ కు ఏమైనా అపాయం జరుగుతే పూర్తి బాధ్యత చాకలి రాములు కుటుంబమే బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి గటనలు పునరావృతం అయితే దళితులంతా ఏకమై ఉద్యమించాల్సి వస్తుందనీ హెచ్చరించారు.


## చేవెళ్ల గుండంలో గుర్తుతెలియని మృతదేహం



చేవెళ్ల సెప్టెంబర్ 03, (ప్రజాపాలన): శ్రీ వెంకటేశ్వర స్వామి పుష్కరిణిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది . రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి పుష్కరిలో ఒంటిపై బట్టలు లేకుండా మృతదేహం ఒడ్డున స్థానికులకు కనిపించగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని మృతదేశాన్ని వెలుకి తీశారు. మృతుని వయసు 45 నుంచి 50 సంవత్సరాల మధ్యలో ఉండొచ్చునని అంచనా వేశారు. మృతుని వివరాలు ఇంకా తెలియాల్సి ఉండగా మృతుని గుర్తుపట్టి వివరాలు తెలిసినవారు చేవెళ్ల పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని పోలీసులు కోరారు . అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు... ఎవరైనా మృత దేహాన్ని గుర్తుపడితే చేవెళ్ల పోలీస్ వారికి తెలియజేయండి... చేవెళ్ల ఇన్స్పెక్టర్. ఫోన్ నంబర్,944-062-7356లి

## బీపీ ,షుగర్ క్యాంపు పేదలకు ఓ వరం

### మేఘ శ్రీ హాస్పటల్ ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్



బోనకల్, సెప్టెంబర్ 03 ప్రజా పాలన ప్రతినిధి: బిపీ, షుగర్ క్యాంపు పేదలకు ఓ వరమని, ఈ క్యాంపును ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని మేఘశ్రీ హాస్పటల్ ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్ కోరారు. మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పటల్ నందు బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే బిపీ, షుగర్ ప్రత్యేక వైద్య మెగాక్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా హాస్పటల్ ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్ మాట్లాడుతూ.. బీపీ, షుగర్ తప్పనిసరిగా మూడు నెలలకు ఒకసారి, అనాగరోగ్యంతో ఉన్నవారు ప్రతి నెల వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించే బిపీ, షుగర్ క్యాంపును మండల ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు.రూ.100 కే నిపుణులైన వైద్యులు పరీక్షించి, నెలకు సరిపడ నాణ్యమైన మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సామాజిక సేవా దృక్పథంతో, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ క్యాంపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్ చేతుల మీదుగా 100 మంది బిపీ, షుగర్ పేషంట్లకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, యంగల గిరి, క్యాంపు సహాయకులు ఇవాంజిలిన్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ శంఖారావం సభకు తరలి వెళ్ళిన శంకరపట్నం పద్మశాలీలు




శంకరపట్నం సెప్టెంబర్ 03 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో ఆదివారం పద్మశాలి శంఖారావం కార్యక్రమానికి పద్మశాలీలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల జనాభా కలిగిన పద్మశాలీలను అన్ని రంగాల్లో వెనక్కి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, పద్మశాలి హక్కుల కోసం, సాధన కోసం, రాజకీయ వాటా సాధించుకునేందుకు సరూర్నగర్ లో నిర్వహిస్తున్న పద్మశాలి శంఖారావం సభకు పార్టీలకతీతంగా తరలి వెళుతున్నట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ రవీందర్, మండల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, జక్కని సంజయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు హనుమంతు, ఉపాధ్యక్షులు తుమ్మ రఘుపతి, జక్కని సారంగపాణి, జడల దామోదర్, మండల కోశాధికారి వంగ సత్యనారాయణ, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, పద్మశాలీలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసేది నేనే..: డీసీసీబీ ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం




సంగారెడ్డి,ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి అభ్యర్థిగా పోటీ చేసేది తానేనని డీసీసీబీ ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం అన్నారు. ఆదివారం సంగారెడ్డి శిల్పారామంలో పట్నం మాణిక్యం యువసేన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్నం మాణిక్యం మాట్లాడుతూ... తన ఆత్మగౌరవాన్ని ప్యాకేజీలతో ఎవరు కొనలేరని స్పష్టం చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే తండ్రిలాంటి ప్రేమ చూపాలని, చింతప్రభాకర్ కు తప్ప పార్టీ టికెట్ ఎవరికి ఇచ్చినా పార్టీ గెలుపుకు కృషి చేస్తానని అన్నారు. కుళ్లు కుతంత్రాలు, కేసులు బనాయిస్తూ రాజకీయం చేస్తున్న వారిని ప్రజలు పక్కన పెట్టాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు దయతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన రాజకీయ భవిష్యత్తు పై కార్యాచరణను ఈనెల 22 ప్రకటిస్తానని పట్నం మాణిక్యం తెలిపారు. కార్యక్రమంలో కొండాపూర్ ఎంపిపి మనోజ్ రెడ్డి, వైస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు గౌరి రెడ్డి శ్రీధర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అశోక్, భిక్షపతి, సంగమేశ్వర్, కోడూరి రమేష్, మల్లేశం, మానిక్ రెడ్డి, విశ్వేశ్వర రెడ్డి, ప్రేమనందం, పట్నం మాణిక్యం యువసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ మెంబర్ గా ఒమ్మి బిందుమాధవి రఘురామ్




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :జిల్లా స్థాయి సివిల్ సప్లైస్ విజిలెన్స్ కమిటీ మెంబర్ గా జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందు మాధవీ రఘురామ్ ని నియమిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీమతి కృత్తికా శుక్లా ఉత్తర్వులు జారీ చేశారు, జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, జిల్లా పరిషత్ చైర్మన్ కో.చైర్మన్ గా, జాయింట్ కలెక్టర్ వైస్ చైర్మన్ గా ఉన్న ఈ కమిటీలో జిల్లా పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు, ఈ కమిటీలో జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ కు అవకాశం కల్పించారు. ఈ కమిటీలో మరో ముగ్గురు జడ్పీటీసీలు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు మెంబర్లుగా ఉంటారు. ఈ కమిటీ సంవత్సరంలో నాలుగు సార్లు తప్పక సమావేశం కావాలి, ఈ కమిటీ ప్రధానంగా నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టం పరిధిలో ఉన్న అన్ని రకాల స్కీమ్స్ సమర్ధవంతంగా అమలు అవుతున్నాయో లేదో పర్యవేక్షించడం, నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టంలోని ప్రొవిజన్స్ కి విరుద్ధంగా ఏదైనా జరిగితే వ్రాత పూర్వకంగా జిల్లా స్థాయి అధికారులకు తెలియజేయడం,ఎక్కడైనా అవినీతి జరిగినా,చట్ట విరుద్ధంగా చర్యలకు పాల్పడినా వాటిని జిల్లా గ్రివెన్స్ రిడ్రిసెల్ అధికారికి వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేయడం,పౌర సరఫరా వ్యవస్థ ద్వారా పంపిణీ కాబడే బియ్యం, ఇతర నిత్యావసరాలు సక్రమంగా పంపిణీ జరిగేలా, సంక్షేమ పథకాలలో భాగంగా ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలోను, అంగన్వాడీ కేంద్రాలలోను,ప్రభుత్వ స్కూల్స్ లో మిడ్ డే మీల్స్ ద్వారాను అందించే భోజన నాణ్యతను పరిశీలించడం జరుగుతుంది, ఈ మెంబర్ గా 3 సంవత్సరాల పాటు ఒమ్మి బిందుమాధవి రఘురామ్ కొనసాగుతారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నన్ను మెంబర్ గా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి గారికి, పార్టీ పెద్దలకు,జిల్లా కలెక్టర్ గారికి, జిల్లా పరిషత్ చైర్మన్ గారికి కృతజ్ఞతలు తెలియజేసారు, నాకు అప్పగించిన ఈ భాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని తెలియజేసారు.

## పద్మశాలీలకు అన్ని పార్టీ లు రాజకీయ ప్రాధాన్యత కలిపించాలి

**పంచుమర్తి లక్ష్మి భీమేష్ ఆంధ్రప్రదేశ్ బి. సంఘం.**



పల్నాడు జిల్లా నరసరావుపేట. సెప్టెంబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి.): ఆదివారం హైదరాబాద్ యల్. బి. నగర్ సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన పద్మ శాలీరాజకీయ శంఖరావం లో పద్మ శాలీ యుల సమన్వయ కర్త మరియు రాష్ట్ర కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ బి. సి సంఘం తరుపున పంచుమర్తి లక్ష్మి భీమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వెనుక బడిన కులాలకు ఇచ్చే ప్రాధాన్యత క్రమంలో పద్మ శాలీ యులకు ఎంతో ప్రాధాన్యత ఉండేది అని ఆరోజుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రగధ కోటయ్య లాంటి నాయకులు వల్లనే పద్మ శాలీ యులకు ప్రాధాన్యత సంతరించు కున్నది అని మరి రాష్ట్రము విడిపోయిన తరువాత కూడా ఉభయ రాష్ట్రాల్లో అత్యంత ఎక్కువ జనాభా కలిగిన పద్మ శాలీ యులకుఅన్ని రాజకీయ పార్టీ లు ప్రాధాన్యత ఇవ్వాలి అని కోరుతూ రాబోయే తెలంగాణా ఎన్నికల్లో మన పద్మ శాలీ యులు అందరూ ఐక మత్యం తో ఉండి రాజకీయ పార్టీలు మనల్ని విస్మరించిన యెడల మన జనాభా ఎక్కువ గా ఉన్న ప్రాంతం లో మనలో ఒకరు "ఇండిపెండెంట్ "గా పోటీ చేయాలి అని, అలా పోటీ చేసిన వ్యక్తి గెలుపు కోసమే పనిచేయడం కోసమే నేను నాలాంటి కుల బంధువులు ఉన్నాము అని రాబోయే తెలంగాణ ఎన్నికల్లో పనిచేస్తాను అని తెలిపారు. ఈ అంశం పై సభలో ఉన్న వారు అందరూ హర్షం వ్యక్తత్వం చేశారు.

## లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలి




నరసాపురం, సెప్టెంబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం ఆదివారం స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో నిర్వహించారు. నియోజవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మన్, తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈనెల ఆరో తేదీన నరసాపురం నియోజకవర్గానికి చేరుకోనున్న నేపథ్యంలో లోకేష్ పాదయాత్ర రూట్ మ్యాప్ పై పార్టీ నాయకులు కార్యకర్తలు చర్చించారు. నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, సంకు భాస్కరనాయుడు, కొల్లు పెద్దిరాజు, పొన్నాల నాగబాబు, కాగిత వెంకటేశ్వరరావు, సంధి నరసింహారావు, జోగిపండు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల శ్రామికుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి: డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి




పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట నియోజకవర్గంలోని నరసరావుపేట / రొంపిచర్ల మండలలో కేసనపల్లి, పెద్దరెడ్డిపాలెం, ఇస్సాపాలెం రొంపిచర్ల, రామిరెడ్డిపాలెం బుచ్చిపాపన్న పాలెం, వడ్లమూడివారి పాలెం, విప్పర్లపల్లి గ్రామాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ప్రతి గ్రామంలో భారీ ఎత్తున అన్నదానం కార్యక్రమం డా.గోపిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మంచి జరగాలని శ్రమించిన మహానేత వైఎస్ఆర్ అని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 14వ వర్ధంతిని పురస్కరించుకొని నరసరావుపేట మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు గారు, నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు గ్రామ పెద్దలతో కలిసి ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన కొండపల్లి చిన్నకోటయ్య, రాధారపు శ్రీనివాసరావు, గుండాల శ్రీనివాసరావు, జెల్లి శ్రీనివాసరావు, శివలింగం రవీంద్రబాబు మరియు ఇస్స పాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని గౌరవ పార్లమెంట్ సభ్యులు మరియు గౌరవ శాసనసభ్యులు ఆవిష్కరించారు. దేశంలో పేదల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన తొలి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీయింబర్స్ మెంట్, ఉచిత విద్య వంటి పేదలకు మంచి చేసే ఎన్నో పథకాలు ఆయన ప్రవేశపెట్టారన్నారు. అందుకే భౌతికంగా దూరమై 14 ఏళ్లు గడిచినా.. ప్రజల గుండెల్లో మాత్రం చిరస్థాయిగా నిలిచపోయారన్నారు. వైఎస్ ఆశయాలను, ఆలోచనలను పుణికిపుచ్చుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అదే దారిలో పేదలక మంచి చేస్తున్నారన్నారు. నవరత్నాలతో ప్రతి పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. అమ్మఒడి, చేయూత, ఆసరా, రైతు భరోసా వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా మారుతున్నాయన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న జగనన్నకు ప్రజలు అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ , ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే మహిళలు ఆర్ధిక ప్రగతి సాధ్యం



గోకవరం సెప్టెంబర్ 3 ప్రజా పాలన: గోకవరం మండలం వెదురుపాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారంటీ మహాశక్తి ప్రచార రథయాత్ర గోకవరం మండలం టిడిపి అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహా శక్తి కమిటీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు, డాక్టర్ పాలూరి బోస్ బాబు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు హాజరై మహిళలతో కలిసి గ్రామంలో ప్రతి ఇంటికి మహాశక్తి కరపత్రాలను పంపిణీ చేసి మహాశక్తి పథకల ద్వారా మహిళలకు లబ్ధి చేకూరి ఆర్థిక ప్రగతి సాధిస్తారని అన్నారు.అదే విధంగా ప్రతి మహిళా తన కుటుంబంతో ఆనందంగా వుండాలనే ఆలోచనతోనే డ్వాక్రాని సృష్టించి ఆడపడుచులకు అండగా చంద్రబాబు నిలిచారని, వడ్డీ లేని రుణాలు, పావలా రుణాలు,స్వయంశక్తి పథకాలతో మహిళలకు కొత్త జీవితాన్ని ఇచ్చారు. మహిళలకు పొదుపు నేర్పిన చంద్రబాబు. నేడు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, మహాశక్తి అనే పథకలతో మహిళలకు మహోన్నత తీర్చిదిద్దనున్నారని ఈ పథకాలు ద్వారా ప్రతి మహిళా కుటుంబానికి పథకాల ఫలితాల ద్వారా రాష్ట్రానికే మహా రాణునీలుగా మారతారని ఎస్వీఎస్ అప్పలరాజు ధీమా వ్యక్తం చేశారు. ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500 రూ లు, తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి సంవత్సరానికి 15 వేల వెలు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తూ, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అందించడమే లక్ష్యంగా మహాశక్తి పథకాన్ని రూపొందించడం జరిగింది . మహిళలందరూ టీడీపీ కి మద్దతు ఇచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రిగా జ్యోతుల నెహ్రూని ఎమ్మెల్యేగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని మంగ రౌతు రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల రాము, పిల్ల అర్జున్ సారధి, ఎస్ బాబు, గునిపే భరత్, బొట్టా రామకృష్ణ, ఉంగరాల గణేష్ సాలేపు నలమహారాజు, కోరిపల్లి అప్పలస్వామి, పోసిన ప్రసాద్, నాగులపాటి నారాయణ కుమార్, కోట సూరిబాబు, నున్నం రాంబాబు, వల్లేపల్లి సత్యనారాయణ, మండిగ గంగాధర్,గళ్ళ కృష్ణ,కొంగరపు రాజు మింది నరేంద్ర,ఆకుల కాశి, పిట్టా అరుణ్, చల్లా రాజ్యలక్ష్మి, పోలినాటి ధర్మానందకుమారి, గెద్దాడ సత్యవేణి, గొల్లవిల్లి శ్రీదేవి రాపాక లక్ష్మి, చెక్కా మరియా, తిప్పన సత్యవతి, గొల్లవిల్లి వరలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి రాధాకు నాయకర్ ఆశీస్సులు



నరసాపురం, సెప్టెంబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి) : పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా రంగా తనయుడు విజయవాడ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణకు నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడు జక్కం బాబ్జి, నరసాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ అమ్మాణీల కుమార్తె పుష్పవల్లికి ఆదివారం నిర్వహించిన నిశ్చయ తాంబూలాల వేడుకలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ బొమ్మిడి నాయకర్ పాల్గొని వంగవీటి రాధాకృష్ణ, పుష్పవల్లి లకు ఆశీస్సులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు, ఆకన చంద్రశేఖర్, తోట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ స్టార్ కృష్ణ మాతృమూర్తి కాకి జయమ్మమృతదేహానికి నివాళులు అర్పించిన తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :రేణిగుంట మండలం జీ పాలెం గ్రమంలోని అంబేద్కర్ యుజనసంగం రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ అమ్మ కాకి జయమ్మ. 96 సం సర్గస్తులైనారు ఈ సందర్భంగా ఎంపీ. మదేల గురుమూర్తి అంబేద్కర్ స్టార్ కృష్ణ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇచ్చి భగవంతుడు మనూడైర్యాని ఇవాలి అని చెప్పారు పరామర్శించిన ప్రముఖులు వారిలో మద్దెల గురుమూర్తి పరమశివమ్ మేడి కొండా ప్రసాదరావు చిరంజీవి.పులి శ్రీకాంత్ బిట్టు (. పవన్ ) రాజులపాలెమ్ రమేష్ పిల్లపాలెం వాసు గాలి రవి. ప్రముఖులు పాల్గొన్నారు.

## మండల ప్రజల అభివృద్ధిపై నిర్లక్ష్యం ఎందుకో .. ? నారాయణస్వామి




చిత్తూరు జిల్లా, కార్వేటినగరం, (ప్రజాపాలన) గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం, కార్వేటినగరం మండల కేంద్రంలోని గాండ్ల మిట్ట కూడలి వద్ద జనసేన పార్టీ నాయకులు జన సైనికులతో కలసి గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ బాధ్యులు పొన్న యుగంధర్ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పొన్న యుగంధర్ మీడియాతో మాట్లాడుతూ కార్వేటినగరం వెదురుకుప్పం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని నిరాహార దీక్ష చేస్తున్నామని తెలిపి , పక్కన ఉన్న నగిరి నియోజకవర్గం లో ప్రస్తుత పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా ఎమ్మెల్యేగా ఉండే సమయంలోనే పుత్తూరు , వడమాల పేట మండలాలను తిరుపతి జిల్లాలో కలిపారని , డిప్యూటీ సీఎం హోదాలో ఉండి నారాయణస్వామి కార్వేటినగరం వెదురుకుప్పం మండలాలను తిరుపతి జిల్లాలో కలిపేందుకు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని , ఈ మండలాల ప్రజల అభివృద్ధి డిప్యూటీ సీఎంకు పట్టదా అని ప్రశ్నిస్తూ , కూతవేటు దూరంలో ఉన్న తిరుపతి జిల్లాలో కలిపినట్లయితే ఇరు మండల ప్రజలకు విద్య , వైద్య , ప్రభుత్వ కార్యకలాపాలకు సౌకర్యంగా ఉంటుందని , ప్రజా ప్రయోజనాలను విస్మరించి ఉప ముఖ్యమంత్రి నిర్లక్ష్యం వహిస్తున్నారని , త్వరలో ఈ రెండు మండలాలను తిరుపతి జిల్లాలో కలపకపోతే రాబోవు ఎన్నికల్లో వైసిపి పార్టీని మండల ప్రజలు నిమజ్జనం చేయడం ఖాయమని పొన్న యుగంధర్ హెచ్చరించారు. ఈ ఉద్యమం లో జనసైనికులు , వీర మహిళలు , కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు , పార్టీలకతీతంగా మండల ప్రజలు పాల్గొన్నారు.


# మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్టాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
సోమవారం 04, సెప్టెంబరు 2023

# గ్లోబల్ కీర్తి వెలుగుల్లో కొన్ని చీకట్లు!

ఈ ఏడాది జీ-20 శిఖరాగ్ర సదస్సుకు మన దేశం ఆతిథ్యమివ్వడం ఎంతో సంతోషాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తోంది. ఈ ఇరవై దేశాలలో అత్యల్ప తలసరి ఆదాయం, అత్యధిక పేదలు, ప్రపంచ ఆకలి సూచీలో చాలా క్రింది స్థానంలో ఉన్నది భారతదేశమే! ఈ వాస్తవాలను చెప్పడం 1991 నుంచి భారత్ సాధించిన అభివృద్ధిని చులకన చేయడానికి కానే కాదు. మన ఆర్థికాభివృద్ధిలోని వైరుధ్యాలపై ఆత్మ శోధన చేసుకోవాలి. ప్రతీ పౌరుని జీవన స్థితిగతులను మెరుగుపరచని అభివృద్ధి ఎలా సార్థకమవుతుంది? న్యూఢిల్లీ ఇప్పుడు మహోత్సాహ అలలపై తేలియాడుతున్నది! సెప్టెంబర్ 9, 10 తేదీలలో 'గ్రూప్ ఆఫ్ ట్వంటీ' (జీ-20) దేశాల శిఖరాగ్ర సమావేశం గురించి నేను ప్రస్తావిస్తున్నాను. ఆ శిఖరాగ్రం విషయమై ప్రభుత్వం ఢిల్లీ నుంచి పల్లె దాకా ఉధృత ప్రచారం చేస్తోంది. అవును, ఆ ప్రచార ఆర్భాటం ఒక పతాక స్థాయికి చేరనున్న క్షణాన మీరు ఈ కాలమ్‌ను చదవనున్నారు. అదలా ఉంచితే ఈ ఏడాది జీ-20 శిఖరాగ్ర సదస్సుకు మన దేశం ఆతిథ్యమివ్వడం నాకు ఎంతో సంతసాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తోంది. అయితే ఆ ముఖ్య ఘటన, దాని ఫలితాల గురించి మనం వినమ్రంగా ఉండాలి. వాస్తవిక దృక్పథమే ఎల్లవేళలా వివేకాన్నిస్తుంది.నేను ఇది ఎందుకు చెప్పుతున్నాను? జీ-20 సమావేశాలు చాలా మామూలు వ్యవహారాలు అయిపోయాయి కనుక. 1999 నుంచి ఏటా ఈ కూటమి శిఖరాగ్ర సదస్సులు జరుగుతూ వస్తున్నాయి. సభ్య దేశాల ప్రభుత్వాధినేతల మొదటి శిఖరాగ్రం 2008లో (అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో) వాషింగ్టన్‌లో జరిగింది. రెండు శిఖరాగ్రాల మధ్య కాలంలో వివిధ అంతర్జాతీయ వేదికలపై కలుసుకునేందుకు ప్రభుత్వాధినేతలకు అనేక అవకాశాలు ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి, జీ%7, ప్రపంచ ఆర్థిక వేదిక, ఐపీసీసీ, ఎస్‌సీఓ, బ్రిక్స్, క్వాడ్, ఆకస్, ఏసియాన్, అంక్టాడ్ మొదలైనవెన్నో. ఈ సదస్సుల గురించి ప్రాచుర్యంలో ఉన్న ఒక జోక్‌ను చెప్పనివ్వండి: ఆంగ్ల భాష వర్ణమాలలోని ఏ నాలుగు లేదా ఐదు అక్షరాలను అయినా తీసుకోండి, అవి ఒక కొత్త బహుళపాక్షిక సంస్థను సూచించే అవకాశం తప్పక ఉ ంటుంది!జీ-20 అధ్యక్షత సభ్య దేశాలకు వరుసగా వంతు ప్రకారం లభిస్తుంది. భారత్‌కు మొదటిసారి ఈ ప్రతిష్ఠాత్మక అధ్యక్ష పదవి 2003లో లభించింది. మళ్లీ ఇప్పుడు 2023లో. తదుపరి అవకాశం 2043లో వస్తుంది. సరే, ఈ శిఖరాగ్రం గురించి మనం వినమ్రశీలంగా ఉండాలని అన్నాను కదూ, ఎందుకో చెప్పుతాను. జీ%--%20 సభ్య దేశాలలో అత్యల్ప తలసరి ఆదాయం (2085 డాలర్లు) ఉన్న దేశం మనదేబీ అత్యధిక పేదలు (230 మిలియన్) ఉన్న దేశమూ మనదేబీ ప్రపంచ ఆకలి సూచీలో (123 దేశాలలో) మన దేశం 107వ స్థానంలో ఉన్నది! నేనీ వాస్తవాలను చెప్పడం 1991 నుంచి భారత్ సాధించిన అభివృద్ధిని చులకన చేయడానికి కానే కాదు. ఇంచుమించు ప్రతీ పది సంవత్సరాలకు స్థిర ధరల్లో తమ స్థూల దేశీయ అభివృద్ధి (జీడీపీ)ని రెట్టింపు చేసుకోవడం చాలా కొద్ది దేశాలకు మాత్రమే సాధ్యమయింది. వీటిలో మన భారత్ కూడా ఒకటి. 1991%--%92లో మన జీడీపీ రూ. 25 లక్షల కోట్లుగా ఉండగా అది 2003%--%04లో రూ.50 లక్షల కోట్లకు, 2013%--%14లో రూ.100 లక్షల కోట్లకు పెరిగింది. 2014%--%15లో (యూపీఏ సర్కార్ దిగిపోయి, నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారానికి వచ్చిన తొలి సంవత్సరం) మన ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉన్నది. అయినా 2023%--%24 నాటికి మన జీడీపీ రెట్టింపు కాలేదు. ఒక సదవకాశం పూర్తిగా వ్యర్థమై పోయింది. కారణమేమిటి? ఎన్డీఏ ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలనలో వార్షిక సగటు వృద్ధిరేటు 5.7 శాతం మాత్రమే. అంతకు ముందు యూపీఏ ప్రభుత్వ పదేళ్ల పాలనలో వార్షిక సగటు వృద్ధిరేటు 7.5 శాతంగా ఉన్నది. 2004 నుంచి 415 మిలియన్ ప్రజలను పేదరికం నుంచి బయటపడవేశాం. ఇంకా కోట్లాది ప్రజలు పేదలుగానే ఉండిపోయారు. చందమామపై నడయాడేందుకు అవసరమైన వైజ్ఞానిక%--%సాంకేతిక నైపుణ్యాలను మనం సమకూర్చుకున్నాం. అయితే ఎనిమిదవ తరగతి చదువుతున్న బాలల్లో 30 శాతం మంది రెండవ తరగతి పాఠ్య పుస్తకాన్ని చదవలేనివారుగా ఉన్నారుబీ 55 శాతం మంది సామాన్యమైన గుణకారాలు, భాగహారాలు చేయలేకపోతున్నారు. మన అభివృద్ధిలో ఇదొక తీవ్ర వైరుధ్యం. ప్రపంచంలో మన దేశ కీర్తిప్రతిష్ఠలు నిజంగా పెంపొందాలంటే మనం ఏం చేయాలి? విపులంగా పేర్కొంటాను. మన ప్రజాస్వామిక పాలనా పద్ధతులను గణనీయంగా మెరుగుపరచుకోవాలి. ఉదారవాదం, బహుతా వాదంను చిత్తశుద్ధితో అనుసరించాలి. అన్ని మతాలను సమానంగా గౌరవించాలి, ఆదరించాలిబీ పార్లమెంటు, శాసనసభల్లో బిల్లులతో సహా అన్ని అంశాలపై చర్చలు మరింతగా జరపాలి. భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణను అనుమతించాలి. బిల్లులను నిశితంగా పరీక్షించి, సమగ్రంగా చర్చించిన తరువాతనే ఆమోదించాలిబీ అన్ని రాష్ట్రాలలోను, అన్ని స్థాయిలలోను చట్టబద్ధ పాలనను అమలుపరచాలి. 'బుల్‌డోజర్' న్యాయాన్ని నిషేధించాలి. మూక దాడులు, హింసాకాండకు తావులేకుండా జాగ్రత్త వహించాలి. చట్ట విరుద్ధ విచారణలతో మరణశిక్షను విధించి అమలుపరచడాన్ని నిరోధించాలి. విద్వేష నేరాలను అరికట్టాలిబీ వ్యాపార దిగ్గజాలకు కాకుండా మార్కెట్‌కు మాత్రమే అనుకూలంగా ఉండాలి. ఇందుకు దోహదం చేసే విధానాలనే రూపొందించి అమలుపరచాలి. మన ఆర్థిక వ్యవస్థను మరింతగా తెరవాలి. పెట్టుబడులకు సమృద్ధ అవకాశాలను కల్పించాలి. అధునాతన సాంకేతికతలను సమకూర్చుకోవాలి. వ్యాపార, ఆర్థిక కార్యకలాపాలలో పోటీ తత్వాన్ని పెంపొందించాలిబీ న్యాయస్థానాలు, ఎన్నికల సంఘం, కాగ్, మానవ హక్కుల కమిషన్, సమాచార కమిషన్ మొదలైన రాజ్యాంగ సంస్థలు, వ్యవస్థలకు నిజమైన స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలి. అవి పక్షపాత రహితంగా పనిచేసేలా చూడాలి. వాటి విధి నిర్వహణలో ఏ విధంగానూ జోక్యం చేసుకోనప్పుడు మాత్రమే మన పాలనా వ్యవస్థ మెరుగవుతుందనే వాస్తవాన్ని గుర్తించాలిబీ దర్యాప్తు సంస్థలు చట్టాల ప్రకారం కాకుండా విశృంఖలంగా వ్యవహరించడాన్ని అరికట్టాలి. వ్యక్తులను బెదిరించేందుకు, సంస్థలను భయపెట్టేందుకు, రాజకీయ పార్టీలను హడలగొట్టేందుకు అవి ఏ విధంగాను ప్రయత్నించకుండా చూడాలి.దేశంలో నివశిస్తున్న భారతీయులు మాత్రమే మన వ్యవస్థలలోని లోపాలు, లొసుగులను గమనిస్తున్నారని మనం భావిస్తే ముంచుకొస్తోన్న ప్రమాదాన్ని గుర్తించలేని స్థితిలో ఉన్నామని చెప్పక తప్పదు. ప్రపంచవ్యాప్తంగా నియంతృత్వ వ్యవస్థలు, బూటకపు ఎన్నికలు, జాతి వివక్ష వైపరీత్యాలు, మహిళల అణచివేత, రాజకీయ, మానవ హక్కుల నిరాకరణ, గిరిజన తెగల ఘర్షణలు, కార్పొరేట్ గుత్తాధిపత్యాలను మనం గమనిస్తున్నట్టుగానే మన వైఫల్యాలను ప్రపంచమూ గమనిస్తుంది. ప్రస్తుత సందర్భంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ గురించి జీ-20 చాలా కలవరం చెందుతోంది. ఆర్థిక వ్యవస్థ పెరుగుదల అందరి స్థితిగతులను మెరుగుపరుస్తుందని ఆర్థిక వేత్తలు అంగీకరిస్తారు.

# సమైక్య వ్యూహంతో 'ఇండియా' - జమిలి ఆత్రంలో మోడీ



బిజెపి మత రాజకీయాలనూ కేంద్రం నిరంకుశత్వాన్ని ఓడించడానికి మరింత సమిష్టిగానూ సమర్థంగానూ సత్వర వ్యూహాలు రూపొందించుకోవాలని ప్రతిపక్షాల నాయకులు గుర్తించారు. కీలక నేతలందరూ హాజరైనారు కూడా. దేశంలోని 450 నియోజక వర్గాలలో బిజెపికి వ్యతిరేకంగా ఒకే అభ్యర్థిని నిలబెట్టి ఓడించాలని అందుకే తొలి అంశంగా నిర్ణయించుకున్నారు. అయితే ఇది విశాల ప్రతిపక్ష వేదిక మాత్రమే గనక వీలైనంతవరకూ కలసి పోటీ చేస్తామని ప్రకటించాయి. అందుకే జాతీయ స్థాయి సమావేశంలో గాక రాష్ట్రాల స్థాయిలోనే సమన్వయ కమిటీల ద్వారా ఎవరు ఎలా పోటీ చేయాలన్నది ఖరారు చేయాలని నిర్ణయించారు. ఆ నిర్ణయం వాస్తవికతను ప్రతిబింబిస్తుంది.కోవింద్ కమిటీ గురించి ప్రహ్లాద్ చెప్పడమే గాని ఇంతవరకూ అధికారిక ప్రకటన వెలువరించలేదు. పైగా రాజ్యాంగం గురించిన చర్చను అనధికార కమిటీ ఎలా చేస్తుంది? ఆ అధికారం పార్లమెంటుకు మాత్రమే వుంది. గతంలో వాజ్‌పేయి హయాంలోనూ రాజ్యాంగ సంస్కరణలకై జస్టిస్ వెంకటాచలయ్య కమిటీని ఇలాగే ఏర్పాటు చేసి తర్వాత... సూచనల కోసం అని వెనక్కు తగ్గారు. ఇప్పుడైనా ఏకపక్షంగా రాజ్యాంగ కమిటీని ఏర్పాటు చేయడం చెల్లదు. 2023 జులైలో బెంగళూరులో ప్రతిపక్షాల కూటమి సమావేశమై 'ఇండియా'గా ముందుకు వస్తున్న తరుణంలోనే కేంద్ర పాలక పక్షమైన బిజెపి హడావుడిగా ఎన్‌డిఎను పునరుద్ధరించి విస్తరించి ఢిల్లీలో సమావేశపర్చింది. 26 పార్టీలు ఇక్కడ కలుస్తుంటే అక్కడ ఏకంగా 38 పార్టీలు హాజరైనాయి గాని వాటి సీట్ల బలం నామకార్థమని మీడియా విశ్లేషించింది. తాజాగా ముంబయిలో ఇండియా సమావేశమవుతుందంటే ఎన్‌డిఎ సమావేశం కాకుండా ఏకంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశాలనే పిలవాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. లౌకిక ప్రతిపక్షాల ఐక్యవేదిక ఏర్పాటు పట్ల ప్రధాని మోడీ ఎంతగా ఉలిక్కిపడుతున్నారో దీన్నిబట్టే చెప్పొచ్చు. నవంబరు, డిసెంబరులో అయిదు రాష్ట్రాల శాసనసభల ఎన్నికలలో తన పరిస్థితి ప్రతికూలంగా వుంటుందని భయపడుతున్న బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ పరివారం ముందస్తు ఎన్నికలకు వెళ్లవచ్చుననే సంకేతాలు గతం నుంచి వున్నాయి. కానీ ముంబయి సమావేశ సన్నాహాలు, ప్రతిపక్షాల వ్యూహాల ఉధృతి చూసిన తర్వాత కేంద్రం దాదాపు ముందస్తును మరింత ముందుకు జరపాలని నిర్ణయించుకోవలసి వచ్చిందని ఇప్పుడు అందరూ భావిస్తున్నారు. ఈ నెల 18 నుంచి 22 వరకూ లోక్‌సభ అమృతోత్సవ్ ప్రత్యేక సమావేశాలు జరిపి కీలకమైన బిల్లులు, సవరణలు ఆమోదింపచేసుకోవాలని మోడీ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు జాతీయ మీడియా ఏకకంఠంతో చెబుతున్నది. ఇందుకు తగినట్టే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాయకత్వంలో జమిలి ఎన్నికల గురించి అధ్యయనం చేసేందుకు ఒక కమిటీనే నియమించారు. 2018లో కోవింద్ ఆ పదవిలో వున్నప్పుడు ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో లోక్‌సభకూ శాసనసభలకూ ఒకేసారి ఎన్నికలు జరిగితే మంచిదన్న సూచన చేశారు. అంటే కేంద్రం ఆలోచనను వినిపించారు. ఆయన నాయకత్వంలో కమిటీ ఇక ఏమి చెబుతుందో ఊహించడం కష్టమేమీ కాదు. అసలు రాజ్యాంగ అధినేతగా పనిచేసిన ఒక మాజీ రాష్ట్రపతికి ఈ విధంగా రాజకీయ బాధ్యత అప్పగించడం దేశ రాజకీయాలలో ఇదే తొలిసారి కావచ్చు.

**వాస్తవికత, విశాల వ్యూహం**

'ఇండియా' సమావేశం జరుగుతుందనగా పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ప్రకటన రావడంతో దాని నిర్వహణ కోణంలోనే కొంత మార్పు అవసరమైంది. బిజెపి మత రాజకీయాలనూ కేంద్రం నిరంకుశత్వాన్ని ఓడించడానికి మరింత సమిష్టిగానూ సమర్థంగానూ సత్వర వ్యూహాలు రూపొందించుకోవాలని ప్రతిపక్షాల నాయకులు గుర్తించారు. కీలక నేతలందరూ హాజరైనారు కూడా. దేశంలోని 450 నియోజక వర్గాలలో బిజెపికి వ్యతిరేకంగా ఒకే అభ్యర్థిని నిలబెట్టి ఓడించాలని అందుకే తొలి అంశంగా నిర్ణయించుకున్నారు. అయితే ఇది విశాల ప్రతిపక్ష వేదిక మాత్రమే గనక వీలైనంతవరకూ కలసి పోటీ చేస్తామని ప్రకటించాయి. అందుకే జాతీయ స్థాయి సమావేశంలో గాక రాష్ట్రాల స్థాయిలోనే సమన్వయ కమిటీల ద్వారా ఎవరు ఎలా పోటీ చేయాలన్నది ఖరారు చేయాలని నిర్ణయించారు. ఆ నిర్ణయం వాస్తవికతను ప్రతిబింబిస్తుంది. ఉదాహరణకు కేరళలో ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ కలసి పోటీ చేయడం కుదిరేపని కాదు. బెంగాల్‌లో మమతా బెనర్జీని వామపక్షాలు, కాంగ్రెస్ ఆమోదించడం అసాధ్యం. పంజాబ్, ఢిల్లీ, గుజరాత్‌లలో ఆప్, కాంగ్రెస్ పోటీ పడుతుంటాయి. అందుకే వీలైనంత వరకూ కలసి అన్నారు. వాస్తవానికి మమతా బెనర్జీ ఈ విషయమై తొందరగా ఉమ్మడి పోటీ విషయం తేల్చాలని పట్టుపట్టినా మిగిలిన నేతలు ఇందుకోసం సర్దిచెప్పినట్టు కథనాలు వచ్చాయి. ఏమైనా అరడజను ముఖ్యమంత్రులు, నాలుగు జాతీయ, పలు ప్రాంతీయ పార్టీల నాయకులు ఈ వేదికలో వున్నారు గనక ఆయా చోట్ల కలసి అడుగేయడం సాధ్యమే అవుతుంది. 1977లో ఇందిరా గాంధీ ఎమర్జన్సీని ఓడించేందుకు ప్రతిపక్షాలు ఆ విధంగా కలిసి విజయవంతమైన అనుభవం వుంది. కనీసం మూడు సార్లు కేంద్రంలో కాంగ్రెస్, బిజెపి యేతర ప్రభుత్వాలు ఏర్పడిన వాస్తవం మర్చిపోరానిది. అవి విఫల ప్రయోగాలుగా చెబుతుంటారు గాని అందుకు నాటి కాంగ్రెస్ అనుసరించిన విధానమే ముఖ్య కారణం. ఇప్పుడు ఆ పార్టీయే 'ఇండియా' కూటమిలో ఒక కీలక పాత్రధారి. ప్రాంతీయ పార్టీలకు అప్పటికన్నా ఇప్పుడు నిర్ణయాత్మక పాత్ర వుంటుంది. ఈ పార్టీల ఊగిసలాటనే గతంలో బిజెపి అధికారంలోకి రావడానికి ఒక ప్రధాన ఆధారమైంది. మోడీ హయాంలో రాష్ట్రాలను గుప్పిట పెట్టుకునే ధోరణి, సమాఖ్య విధానానికి తూట్లు పొడవడం ఈ ప్రాంతీయ పార్టీలలో చాలా వాటికి కళ్లు తెరిపించిందని చెప్పాలి. తమ అస్తిత్వం కోసమైనా వారంతా 'ఇండియా' వైపు మొగ్గడం అనివార్యమైన పరిస్థితి. ఇప్పటికీ వైసిపి, టిడిపి, బిజెడి వంటి పార్టీలు బిజెపికి అనుకూలంగా వుండటం వాటిపై ఒత్తిళ్ల ఫలితమే. ఇక బిఆర్‌ఎస్, బిఎస్‌పి వంటి పార్టీలు సమదూరమని అంటున్నా ఆచరణలో బిజెపికే ప్రయోజనమనే భావన వుంది. ఎన్నికలు దగ్గర పడే కొద్దీ అంతిమంగా ఎవరు ఎలాంటి వైఖరి తీసుకుంటారో చూడవలసిందే. అకాలీదళ్, బిఎస్‌పి వంటి పార్టీలు 'ఇండియా'లో చేరకపోయినా ఎన్‌డిఎలో చేరడం జరగదనే అభిప్రాయం ఎన్‌సిపి నాయకుడు శరద్ పవార్ ముందే స్పష్టంగా ప్రకటించారు. ఒక కన్వీనర్ నియామకం కూడా ఇప్పుడే తేలకపోయినా నష్టం లేదని వాయిదా వేశారు.

**కోవింద్ కమిటీ, కోటి కౌటిల్యాలు**

ఏమైనా ఈ సమావేశ ప్రభావం అప్పుడే బిజెపిపై పడిందని సీతారాం ఏచూరి చేసిన వ్యాఖ్య అర్థవంతమైంది. ముంబయి సమావేశం ఒకవైపున ఇంకా జరుగుతుండగానే ఏకకాల ఎన్నికల ముచ్చట ఊపందుకోవడంలో అది కనిపిస్తుంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భగవత్‌ను కలిశారు. 'ఇండియా' అనే పేరు మార్చి భారత్‌నే వాడాలని భగవత్ రెండు చోట్ల వేర్వేరు సమావేశాల్లో ప్రవచించారు. ఈ దేశం హిందూ రాష్ట్రమేనని, భారతీయులందరూ హిందువులేనని మత భాష్యాన్ని మరింత తీవ్రంగా వినిపించారు. రామ్‌నాథ్ కోవింద్ కూడా కొంత కాలం కిందట భగవత్‌తో సమావేశమైనారని ఇక్కడ గుర్తు చేయాలి. అంటే మోడీ అమిత్ షా ఒకవైపు ఎన్‌డిఎ విస్తరణ కోసం తంటాలు పడుతుంటే మరోవైపు మోహన్ భగవత్ హిందూత్వ మతతత్వ సిద్ధాంతం వ్యాప్తి బీజాలు వేస్తున్నారన్నమాట. కోవింద్ కమిటీ గురించి ప్రహ్లాద్ చెప్పడమే గాని ఇంతవరకూ అధికారిక ప్రకటన వెలువరించలేదు. పైగా రాజ్యాంగం గురించిన చర్చను అనధికార కమిటీ ఎలా చేస్తుంది? ఆ అధికారం పార్లమెంటుకు మాత్రమే వుంది. గతంలో వాజ్‌పేయి హయాంలోనూ రాజ్యాంగ సంస్కరణలకై జస్టిస్ వెంకటాచలయ్య కమిటీని ఇలాగే ఏర్పాటు చేసి తర్వాత...సూచనల కోసం అని వెనక్కు తగ్గారు. ఇప్పుడైనా ఏకపక్షంగా రాజ్యాంగ కమిటీని ఏర్పాటు చేయడం చెల్లదు. ఆ అంశాన్ని తెరపైకి తేవడం, ప్రజల్లో అనుకూలత పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు కనిపిస్తుంది. పార్టీలు, వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వాలతో ఈ కమిటీ సంప్రదిస్తుందంటున్నారు. కానీ ఇతర పార్టీలు, ప్రభుత్వాలు ఒక అనధికార కమిటీకి సహకరిస్తాయని చెప్పడం కష్టం. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయినా పదవీ విరమణ తర్వాత మామూలు పౌరుడేనని ఇటీవల జస్టిస్ డి.వై. చంద్రచూడ్ స్పష్టంగా చెప్పారు. అధికార లాంఛనాలు కొన్ని వుండవచ్చు గాని మాజీ రాష్ట్రపతి అయినా ప్రత్యేక రాజ్యాంగ ప్రతిపత్తి ఏమీ వుండదు. ఈ కమిటీ సిఫార్సులు చేసినా వాటిని కేంద్ర క్యాబినెట్ తీర్మానం ముందుకు తెస్తారన్నమాట. ఎన్నికల సంఘం కూడా కేంద్రం ఒత్తిడితో గతంలోనే దీనిపై స్పందించింది. ఒకేసారి ఎన్నికలు జరపగల సత్తావుందని, కాకపోతే అదనంగా సహాయం అవసరమని వెల్లడించింది. తన వంతుగా అయిదు సూచనలు చేసింది. 1.కొత్త లోక్‌సభ ప్రారంభానికి తేదీ నిర్ణయించాలి. 2.అవిశ్వాస తీర్మానం తెచ్చేవారు ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి నాయకత్వం వహించే వ్యక్తి పేరు అందులో సూచించాలి. 3. పదవీ కాలం కొద్దిగానే మిగిలి వుండగా ప్రభుత్వం పడిపోతే రాష్ట్రపతి పాలన పెట్టాలి. ఎక్కువ వుంటేనే ఎన్నికలు. 4. శాసనసభల విషయంలోనూ ఇదే జరగాలి. 5, లేదంటే అన్ని ఎన్నికలకూ నిర్ణీత తేదీలలో జరిగేలా నిర్ణయించాలి.

**రాజ్యాంగానికే ఎసరు, దేశానికే ప్రమాదం**

భారత రాజ్యాంగం ఏకకాల ఎన్నికలు జరగాలని చెప్పడం లేదు. లోక్‌సభ, శాసనసభల నియమ నిబంధనలు కాలపరిమితి అన్నీ వేర్వేరుగా వున్నాయి. మొదటి మూడు ఎన్నికలు కలిసే జరిగాయంటే కాంగ్రెస్ గుత్తాధిపత్యమే కారణం, 1967 నుంచి క్రమంగా ఈ పరిస్థితి మారుతూ వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టడం, రద్దు చేయడం, పడిపోవడం చాలా చూశాం. కేంద్రంలోనూ కనీసం మూడు సార్లు ప్రభుత్వాలు ముందే పడిపోయాయి. వాటిపై ఏవో కొత్త షరతులు రుద్దాలనేది ఇక్కడ ఆంతర్యం. అంటే పదవీ కాలం ముగిసినా కొనసాగించడం లేక ఇంకా వున్నా ఎన్నికలకు వెళ్లకుండా పరోక్ష పాలన సాగించడం వంటివి రాజ్యాంగ నిర్దేశానికి విరుద్ధం. అప్పుడు ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం అనే మౌలిక సూత్రమే మంటగలిసి పోతుంది. ఎమర్జన్సీలో రాష్ట్రాల శాసనసభల కాలపరిమితిని ఆరేళ్లకు పెంచితే తర్వాత కత్తిరించాల్సి వచ్చింది. వాస్తవానికి శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి చోట్ల కూడా గతంలో నిరంకుశ ప్రభుత్వాలు పాలనా వ్యవస్థను ఇష్టానుసారం మార్చినా తర్వాత అవి నిలబడలేదు. వి.పి.సింగ్ ప్రభుత్వ కూల్చివేత తర్వాత అప్పటి రాష్ట్రపతి వెంకట్రామన్ జాతీయ ప్రభుత్వం అంటూ ఒక ప్రహసనం నడిపించి వెనక్కు తగ్గాల్సి వచ్చింది. బిజెపి ఎప్పుడూ అధ్యక్ష తరహా పాలన కోరుకుంటుంది. దేశంలో రాజకీయ సామాజిక బహుళత్వం కారణంగా అది చేయలేకపోయింది. మోడీ హయాంలో దాదాపు ప్రధాని కేంద్రంగా చేయడం అధ్యక్ష తరహా ప్రతిబింబమే. నోట్ల రద్దుతో సహా కీలక నిర్ణయాలు మోడీ ఒక్కరే తీసుకున్నారు. ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం వంటి వాటిని కూడా ఎవరితో చర్చించలేదు. ఈ నిర్ణయాలు సుప్రీం కోర్టు సమీక్షలో వుండటమే గాక తీవ్ర ప్రశ్నలకు కారణమవుతున్నాయి. లోక్‌సభ పదవీ కాలానికి సంబంధించిన 83వ అధికరణం రద్దుకు సంబంధించిన 85 అధికరణం, అసెంబ్లీల పదవీ కాలానికి సంబంధించిన 172 రద్దు పైన 174, రాష్ట్రపతి పాలనపై 356 అయిదు రాజ్యాంగ సవరణలు చేయవలసి వుంటుంది. శాశ్వత మార్పులైతే సగం శాసనసభల ఆమోదం కూడా అవసరమవుతుంది. లక్షల కోట్లు బడాబాబుల పరం చేయడమే గాక రాయితీల రూపంలో మరిన్ని లక్షల కోట్లు కట్టబెడుతున్న ఈ సర్కారు ఎన్నికల ఖర్చు తగ్గించాలని పొదుపు కబుర్లు చెప్పడం హాస్యాస్పదం. ఇది వాస్తవానికి అధికార దాహం, అప్రజాస్వామిక రాజ్యాంగ కుట్ర. మోహన్ భగవత్, మోడీల మాటల వెనక వున్న రాజకీయ దురుద్దేశాలు, మతతత్వ వ్యూహాల పట్ల ప్రజల అప్రమత్తత చాలా అవసరం. దురదృష్టమేమంటే తెలుగు రాష్ట్రాలలో రెండు పాలక పార్టీలైన వైసిపి, బిఆర్‌ఎస్, ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం ఏవీ ఈ పోరాటంలో పాలుపంచుకోవడం లేదు, బిజెపికి వత్తాసుగా నిలవడానికే పోటీ పడుతున్నాయి. 'ఇండియా' ఈ నిరంకుశత్వాన్ని నిలవరించేందుకు పోరాడటమే గాక ఎన్నికలలోనూ బిజెపి కూటమిని ఓడించడం ద్వారా ఆ కుటిల ప్రయత్నాలు శాశ్వతంగా అడ్డుకోవడం మరింత ముఖ్యం.



చేవెళ్ల మండలం రేగడి గణపుర్ గ్రామా మాజీ సర్పంచ్ రాజమౌళి కుమారుడు సాయి కిరణ్ మదూరి ల వివాహంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ భరత్ ను కలిసిన మద్దుర్ గ్రామ సీనియర్ నాయకులు యువకులు

**త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వెల్లడి**




చేవెళ్ల సెప్టెంబర్ 03 (ప్రజాపాలన): టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పామేనా భీమ్ భరత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చేవెళ్ల నియోజవర్గం షాబాద్ మండలం మద్దూరు గ్రామం కు చెందిన తీగపురం ప్రభాకర్ రెడ్డి చిలుకూరి దుశ్యాంత్ రెడ్డి గ్రామ యువకులు. అనంతరం వారు మాట్లాడుతూ మద్దూరు గ్రామం నుండి మరి కొద్ది రోజుల్లో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గారి సమక్షంలో టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో పెద్దఎత్తున చేరుతున్నామని తెలియజేశారు. లి.

## సర్వాంగ సుందరంగా సంగారెడ్డి



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి కేసీఆర్ సంగారెడ్డి మున్సిపాలిటీ కి యాభైకోట్ల నిధులు మంజూరు చేయగా, టి ఎఫ్ ఐ డి సి కింద ఇరవై కోట్ల నిధులతో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడం జరిగిందని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతప్రభాకర్ తెలిపారు. ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని 26 వ వార్డులో రూ 7 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ సాబేర్, మాజీ సీడీసీ చైర్మన్ విజయేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో నవాబుపేట్ బిసి హాస్టల్





చేవెళ్ల సెప్టెంబర్ 03' (ప్రజాపాలన):ప్రభుత్వాలు ఎన్ని మారిన సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించే వారే లేరని భారతీయ జనతా పార్టీ యువమోర్చా నాయకులు అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం నవాబుపేట్ మండల కేంద్రంలో సంక్షేమ బాలుర వసతి గృహాన్ని భారతీయ జనతా యువ మోర్చా నాయకులు సందర్శించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలుర వసతి గృహం చాలా అధ్వానంగా మారింది బిల్డింగ్ మొత్తం ఏక్కడ చూసిన క్ర్యాక్స్ వచ్చాయని, అసలే వర్షాకాలం భారీ వర్షాలకు ఎప్పుడు ఏ సమయంలో కూలిపోతుందో అని విద్యార్థులు బుక్కు బుక్కుమంటు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వసతి గృహం బిల్డింగ్ పురాతనమైందని, బిల్డింగ్లో పైకప్పు పెచ్చులు ఓడిపోయి పైన పడుతున్నాయని విద్యార్థులు తెలిపారని అన్నారు. మరుగదొడ్లు స్నానాల గదులు సరిగ్గా లేక , ఇబ్బంది పడాల్సి వస్తుందని, వంటగది కనీస అవసరాలు కూడా లేవని పరిస్థితి అధ్వానంగా తయారందని , అన్నారు. అధికారులు స్పందించి బీసీ హాస్టల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. గతంలో ఇలాంటి సమస్యల పైన స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య దృష్టికి తీసుకెళ్లామని , సంబంధిత అధికారులకు కూడా పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశామని , అయినప్పటికీ సమస్యలను పరిష్కరించలేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల యువమోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి గూడలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నియామకం

## అధ్యక్షుడిగా ఎర్ర విజయ్ రాజ్, నియామకం..

## నియామక పత్రం అందజేసిన టిపిసిసి సభ్యులు,షాబాద్ దర్శన్ మండల అధ్యక్షులు తమ్మాలి మాణయ్య



చేవెళ్ల సెప్టెంబర్ 03 (ప్రజాపాలన): చెవెళ్ళ నియోజకవర్గం మొయినాబాద్ మండల నాగిరెడ్డి గూడ గ్రామ కాంగ్రెస్ కమిటీని.. మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అనంతరం గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించే గ్రామ కాంగ్రెస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు . అనంతరం గ్రామ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎర్ర విజయ్ రాజ్ గారికి మరియు గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా మహేందర్ నియమిస్తూ నియామక పత్రాన్ని టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మాలి మాణయ్య అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ గ్రామ శాఖ పనిచేయాలన్నారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా వ్యతిరేక విధానాలు మరియు కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తున్న ప్రతి ఒక్క అంశాన్ని ప్రజలకి తెలియజేయాలని , మూడు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని అందరూ కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చంద్ర రెడ్డి ,జిల్లా ఎంపిటిసిల ఫోరం ఉపాధ్యక్షుడు పట్నం రామ్ రెడ్డి ,టీపీసీసీ ఫిషర్మెన్ జిల్లా అధ్యక్షుడు నారాయణపురం మహేందర్ ముదిరాజు గారు,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి గారు,జిల్లా నాయకులు జంగారెడ్డి గారు, మండల కాంగ్రెస్ నాయకులు మర్రి రవీందర్ రెడ్డి గారు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నిరంజన్ గౌడ్ ,కాంగ్రెస్ నాయకులు అనంత రెడ్డి ,మహేందర్ రెడ్డి ,కుమ్మరి వెంకటేష్ ఎం జైపాల్ రెడ్డి గారు,బిక్షపతి ముదిరాజు రాజు గౌడ్ బంటు సంజీవ ,సుధాకర్ ఎర్ర గారు,విజయరాజ్ సుకుమార్ ,కే శ్రీకాంత్ రెడ్డి,సంతపురం శ్రీనివాస్ ఎస్ రవి ,ఎస్ అశోక్ ,మహేందర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# దళిత బంధు ,గృహలక్ష్మి లబ్ధిదారులకు గ్రామ సభ ద్వారా ఎంపిక చేయాలి


**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు**



బోనకల్ సెప్టెంబర్ 3 ప్రజాపాలన ప్రతినిధి:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ 1 తేదీ నుంచి 7 తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మండల వ్యాప్తంగా ఆందోళన చేయనున్నట్లు పార్టీ రాష్ట్ర కమిటీ కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక తెలంగాణ రైతంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో సిపిఎం మండల నాయకులు బంధం శ్రీనివాసరావు, అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొన్నం మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని సాధారణ ప్రజల నడ్డి విరిచే విధంగా ఉన్నాయని , పెట్రోల్, డీజిల్, పప్పులు, ఉప్పు, పంచదార, నూనెలు, కూరగాయలు, పండ్లు, ప్రజలు రోజు వాడుకునే వస్తువుల ధరలన్నీ పెరిగాయని ఈ ధరల పెరుగుదల వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అందుకే పెరిగే ధరలు వెంటనే తగ్గించాలని సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. ఈ ధరలతో పాటుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని , ఇచ్చిన హామీల అమలు కోసం వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ. కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ వారం రోజులు పాటు మండల వ్యాప్తంగా ఆందోళన చేయనట్లు , ఈ ఆందోళన కార్యక్రమాల్లో కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ లు కొమ్ము శ్రీనివాసరావు, చిట్టిమోదు నాగేశ్వరరావు, తుళ్లూరు రమేష్, దోప్ప కొరివి వీరభద్రం, కిలారు సురేష్, గుగులోతు పంతులు, నిమ్మల రామారావు, తదితరులు పాల్గొన్నారు.


## ధర్మపురి మండల విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షుడిగా పాలాజి జ్ఞానాచారి నియామకం





ధర్మపురి 03- సెప్టెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: జగిత్యాల జిల్లా ధర్మపురి విశ్వ బ్రాహ్మణ సంఘం భవనంలో ఆదివారం రోజున ఏర్పాటుచేసిన సమావేశంలో రాయపట్నం గ్రామానికి చెందిన పాలాజీ జ్ఞానాచారి మండల విశ్వ బ్రాహ్మణసంఘం అధ్యక్షుని గా ఏకగ్రీవంగా నియామకం అయినట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమణ, వడ్రంగి సంఘ అధ్యక్షులు మడప శ్రీనివాస్,కార్యదర్శి చిటన్నోజు శంకర్,పట్టణ స్వర్ణకార సంఘ అధ్యక్షులు ఉప్పుల రాకేష్,కనుకుల స్వామి,సిరికొండ అశోక్,చెన్నోజీ ప్రసాద్, బెజ్జరపు గంగాధర్ రంగు లక్ష్మీనరహరి, మరియు విశ్వబ్రాహ్మణ సభ్యులు పాల్గొన్నారు.

## మరోమారు గొప్ప మనసు చాటుకున్న ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్



ప్రజాపాలన ప్రతినిధి: సెప్టెంబర్ 3: స్థానిక మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణం జైపూర్ మండలం లో ఎంబీబీఎస్ సీటు వచ్చినటువంటి నిరుపేద విద్యార్థి సెగ్గం అఖిల్ ఆర్థిక సహాయం కోరగా వెంటనే స్పందించి మరోమారు గొప్ప మనసు చాటుకున్న ప్రభుత్వ విప్ %డ% చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ గారు. చెన్నూరు నియోజకవర్గం, జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన సెగ్యం అఖిల్ అనే నిరుపేద విద్యార్థికి %వీదీదూ% ఉన్నత చదువుల కోసం 70000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన ప్రభుత్వ విప్ %డ% చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్.

## మున్సిపాలిటీ నిర్లక్ష్యం కారణంగా నిలిచిన వర్షం నీళ్లు



ప్రజాపాలన ప్రతినిధి: సెప్టెంబర్ 3స్థానిక పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని కాన్వెన్సీ ఆర్కే ఫై ఇంక్లైన్ సమీపంలో గల అండర్ బ్రిడ్జ్ భారిగా కురుస్తున్న వర్షాల కారణంగా ముంపుకు గురైనటువంటి చుట్టు ప్రక్కలనటువంటి షాపులు రాకపోకులకు తీవ్ర అంతరయం కలిగి మరియు చుట్టూ ఉన్నటువంటి షాపులలోనికి నీరు రావడం కేవలం మున్సిపాలిటీ నిర్లక్ష్యం కారణంగా నీళ్లు నిలిచిపోయి షాపుల్లోక వచ్చినటువంటి పరిస్థితి దీన్ని వెంటనే మున్సిపాలిటీ సిబ్బంది స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని ముమ్మరంగా మరి వేగవంతంగా పనులు చేసి నీటిని నిల్వ ఉండకుండా చేయగలరని కాంగ్రెస్ పార్టీ నుండి గంట సత్యనారాయణరెడ్డి కోరడం జరిగినది.

## బి సి బహుజన బిడ్డనైన నన్ను గెలిపించండి: ఆది శ్రీనివాస్



వేములవాడ సెప్టెంబర్ 3 ప్రజాపాలన ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ ఆర్ ఆర్ కాలనీకి చెందిన ముదిరాజ్ లు కాంగ్రెస్ పార్టీ లో చేరినారు ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గారు మాట్లాడుతు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కి కాంగ్రెస్ కు ఓటు వేయాలని కోరారు బిసి బహుజన బిడ్డనైనా నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేసినారు BRS BJP చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి కాంగ్రెస్ కు ఓటు వేసే ప్రజలను చైతన్యపరచి ముంపు గ్రామాలకు న్యాయం జరిగే విధంగా ఎన్ని ఉద్యమాలు చేసిన ప్రభుత్వం పట్టించుకోకుండా ఇప్పటికి సమస్యలు తీర్చలేక ఇబ్బందులు పెడుతున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇంటి కింద ఐదు లక్షలు మరియు ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మాట హామీ ఇవ్వడంజరిగినది.. ఈ కార్యక్రమంలో పిట్టల కనకయ్య, గడ్డం పర్శరాములు, భాస్కర్, గడ్డం చిన్న కనకయ్య, బీమరి అంజి, అనిల్, పిట్టల సురేష్, గంగు శ్రీనివాస్,సింగరేణి భాస్కర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా మందమర్రిలో అమానుష చర్య



మందమర్రి పట్టణం: మేకను దొంగతనం చేశాడని నెపంతో దళిత యువకునితో పాటు పశువుల కాపరిని వేలాడదీసి కొట్టిన సంఘటన మంచిర్యాల జిల్లా మందమరిలో శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. మందమరికి చెందిన కొమురాజుల రాములు అతని భార్య స్వరూప, కొడుకు శ్రీనివాస్ అంగడి బజార్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. పట్టణ శివారులోని గంగ నీళ్ల పంపుల సమీపంలో మేకల షెడ్డులో మేకలను పెంచుతున్నారు. సుమారు 20 రోజుల క్రితం మంద నుంచి ఒక మేక కనిపించకుండా పోయింది. దీంతో పశువుల కాపరి తేజ, దళితుడైన అతని స్నేహితుడు చిలుములు కిరణ్ పై అనుమానంతో ఇద్దరినీ షెడ్డు వద్దకు పిలిపించారు. కింద పొగ పెట్టి వారిద్దరిని వేలాడదీసి తీవ్రంగా కొట్టి వదిలేశారు. శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లిన కిరణ్ రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందారు. ఈ క్రమంలో తన తమ్ముణ్ణి కట్టేసి కొట్టిన విషయం తెలియడంతో బాధితుని సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు..

## బీజేపీ ఎమ్మెల్యే ఈటల కాన్వాయ్‌లో ప్రమాదం



కరీంనగర్: బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ప్రమాదం తప్పింది. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లలితపూర్ వద్ద ఈటెల కాన్వాయ్‌కు స్వల్ప ప్రమాదం జరిగింది. కాన్వాయ్‌తో వెళ్తున్న కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఈటల రాజేందర్‌కు ప్రమాదం తప్పింది. దీంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. మరో వాహనంలో ఈటల రాజేందర్ హైదరాబాద్ నగరానికి బయల్దేరారు.

# బస్తీ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి బస్తీనిద్ర



మేడిపల్లి, సెప్టెంబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్లో బస్తీ సమస్యల పరిష్కారం కోసం బస్తీనిద్ర కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి చేపట్టారు. హబ్సిగూడ డివిజన్లోని మధుర నగర్, యాదయ్య హోటల్, నవరంగూడ, కామాక్షి పురం, వాసవి నగర్, రాంరెడ్డి నగర్, వెంకట్ రెడ్డి నగర్లలో గడపగడపకి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాగిడి లక్ష్మారెడ్డి పాదయాత్ర నిర్వహించారు. యాత్రను ఉద్దేశించి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హబ్సిగూడ డివిజన్ అభివృద్ధిలో వెనుకబడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజల సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి పాలకులను ఇంటికి పంపాలన్నారు. బస్తీ సమస్యలపై పరిష్కారం కోసం పాదయాత్ర సందర్భంగా మధుర నగర్ లో అస్తవ్యస్తంగా మారిన రోడ్లు, డ్రైనేజీ సమస్య, మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నదని అధికారులు వెంటనే ఇట్టి సమస్యను పరిష్కరించాలని వారు హెచ్చరించారు. 9 ఏళ్లు గడుస్తున్న ఏ ఒక్కరికి కనీసం వృద్ధాప్య పింఛన్లు కానీ, వితంతు పింఛన్లు కానీ, రేషన్ కార్డులు కానీ, దళిత బంధుకాన్ని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కానీ, వారికి అందట్లేదని కాలనీలలో ప్రజలు వారి బాధను మొురపెట్టుకున్నారు, వారి సమస్యలను రాగిడి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. చెరువుల సుందరి కరణ అన్నారు కానీ రామంతపూర్లో చిన్న చెరువు, పెద్ద చెరువు సుందరీకరణ ఎక్కడ, మొద్దు నిద్రపోతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు డివిజన్లో ఏ కాలనీలో చూసినా ఎక్కడి సమస్యలు అక్కడే ప్రతి కాలనీలో సమస్యలు పరిష్కరించడంలో అటు స్థానిక ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్ విఫలమయ్యారని రాగిడి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే వేసిన రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ ఉందని. ప్రజా సమస్యల పట్ల దగ్గరగా వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని బస్తీలో గడపగడపకు పాదయాత్ర చేస్తూ బస్తీ నిద్ర కార్యక్రమాన్ని చేపట్టి వారి సమస్యలు తెలుసుకున్న రాగిడి లక్ష్మారెడ్డి వెంటనే వీటన్నిటినీ తక్షణవే పరిష్కరించాలని, పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామని, లేనియెడల పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాగిడి లక్ష్మారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు మేకల శివారెడ్డి, పసుల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కంది ఆగిరెడ్డి,హబ్సిగూడ,రామంతపూర్ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలేరు జై నవీన్, మహ్మద్ రఫీక్, టిపిసిసి సభ్యులు వినోద్ ముదిరాజ్, మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పోలిపాక అంజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్, టిపిసిసి మైనారిటీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జైన్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్టి సెల్ చైర్మన్ గణేష్ నాయక్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనార్టీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్ ఆశు ,టిపిసిసి మైనారిటీ జనరల్ సెక్రెటరీ షేక్ మాదర్ వలీ, సుధాకర్ శెట్టి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, ఎయిమ్స్ చైర్మన్ షబ్బీర్ అలీ, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కిషన్ నాయక్, ఉప్పల్ అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, నారాయణ, సాంబశివరావు, బాలయ్య బాబు, శ్రీనివాన్, ఎండి రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, సెప్టెంబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్లోని రామ్ రెడ్డి నగర్లో రామ్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కార దిశగా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. అనంతరం ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు ,సత్యనారాయణగౌడ్,వెంకన్న,సాగర్, నర్సింహా రెడ్డి,మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరలకు గుట్టల క్వారీలపై పూర్తి హక్కులు కల్పించాలని వడ్డెరలు డిమాండ్



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 3 ప్రజా పాలన ప్రతినిధి: వడ్డెర వృత్తిదారులకు గుట్టలు,క్వారీలపై పూర్తి హక్కులు కల్పించాలని ఆదివారం తుర్కయాంజాల్ లో ముఖ్యకార్యకర్తల సమావేశం నర్ర. పాండు అధ్యక్షతన వడ్డెర సంఘం ఆఫీసులో సమావేశం జరిగింది ఈ సందర్భంగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ మాట్లాడుతూ వడ్డెర వృత్తిదారులకు భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన వడ్డెర వృత్తిదారుల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందనంగా వారి బతుకులు మాత్రం మారలేదని అన్నారు వడ్డెర వృత్తిదారులు నేటికీ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని సమాజానికి దూరంగా ఉన్నారని, ఈ రాష్ట్రంలో సుమారుగా 4000 సొసైటీలు ఉన్న ఇప్పటికి కూడా ఒక్క పైసా కూడా ఖర్చు చేయడం లేదన్నారు అంతే కాకుండా వడ్డెర వృత్తిదారులు చనిపోతే కనీసం ఎక్స్గ్రేషియా కూడా చెల్లించడం లేదని కాబట్టి వెనుకబడిన వడ్డెర కుటుంబాలకు వడ్డెర బంధును ప్రకటించి వెనుకబడిన ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ముఖ్యసలహాదారులు రూపని లోకనాథం మాట్లాడుతూ ఇండ్లు లేని వారికి డబల్ బెడ్ రూములు ఇవ్వడం డిమాండ్ చేశారు అంతేకాకుండా రేషన్ కార్డులు పింఛన్లు ప్రతి నియోజకవర్గంలో ఒక గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఇలాంటి ఈఎండి లేకుండా 30% ప్రభుత్వ పనుల్లో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోవడ్డెర వృత్తి దారుల నాయకులు నర్ర. శ్రీధర్, వేముల. మల్లేష్,గండికోట.సత్యం,వరికుప్పల.అంజి,వరికుప్పల.శ్రీను, ఓర్పు. శ్రీను, ఓర్పు. వెంకన్న, వేముల. వాసు, ఇరుగదిండ్ల. సైదులు, వరికుప్పల.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుర్వాసన వేద జల్లుతున్న శ్లోక కన్వెన్షన్



ఇబ్రహింపట్నం సెప్టెంబర్ తేదీ 3 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపల్ కొంగర కలన్ పరిధిలో శ్లోకా కన్వెన్షనల్ విందు వినోదాలు పుట్టినరోజు కార్యక్రమాలు వివాహ వేడుకలు ఫంక్షన్స్ హాల్ లో వేలాదిమంది అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అందులో ఉన్న మరుగు దొడ్లు, మూత్రశాలలు రోడ్డుపైకి ఫంక్షన్ హాల్ లో నిలువ ఉంచుకోకుండా రోడ్డుపైకి వదిలేస్తున్నారని , పక్కనే ఉన్న రైతు కల్వకోల్ ప్రభాకర్ రెడ్డి పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దుర్వాసనతో వాహనదారులకు, పాదచారులకు, గ్రామ ప్రజలకు ,పక్కనే ఉన్న రైతులకు ఈ దుర్వాసనతో పొలం పనులకు వస్తున్న ప్రజలకు వాసనతో అనారోగ్యానికి గురవుతున్నారని బావుల దగ్గర పనికి వచ్చే వారు ఎవరు కూడ పనికి రామని కరాకంటిగా చెపుతున్నారని రైతులు వారి ఒక్కరితో భావి పని చేయలేకపోతున్నామని అన్నారు. పలుమార్లు ఆ హాల్ యజమానితో మాట్లాడిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని , సంబంధిత గ్రామ పెద్దలు , స్థానిక మున్సిపల్ అధికారులు పట్టించుకుని ఈ మురుగు వాసన నుండి కాపాడాలని కోరారు.

## ఇంటింటికి సంక్షేమ ఫలాలు



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 3 ప్రజా పాలన ప్రతినిధి:ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని ఇబ్రహీంపట్నం ఎమ్మె ల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి ,మన్నెగూడ గ్రామానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల కు చెందిన సయ్యద్ ఉస్మాన్,సయ్యద్ ఇస్మాయిల్, గునుకుల బాలయ్య రాయపోల్ సయ్యద్ కొంగరకలన్ ఎస్.కె అహమ్మద్. ఎండి నజీర్ పోల్కంపల్లి ఎంపీటీసీ చెరుకూరి మంగ రవీందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. అనాజ్ పూర్ , పోల్కంపల్లి రోడ్డు పూర్తి అయ్యిందన్నారు. గ్రామ బీ ఆర్ ఎస్ నాయకుల కోరిక మేరకు రోడ్డు పూర్తి చేశామని తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న బాన్డెడ్ లేబర్ భూమిలో చదును చేసి ,సాగు చేసుకోవడాని బోర్లు వేయించాలని కోరారు. తప్పకుండా ప్రభుత్వం తో మాట్లాడతానని చెప్పారు. పార్టీ కోసం పని చేసే వారికి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు దేరంగుల నర్సింహా,నండికొండ రవీందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షరీఫ్,దానయ్య,చెరుకూరి యాదయ్య,బషీ రెడ్డి, మైసయ్య, పంది పోచయ్య,జంగయ్య, దౌలత్ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర మేర యువత ఆధ్వర్యంలో బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ప్రారంభం




మేడిపల్లి, సెప్టెంబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర మేర యువత ఆధ్వర్యంలో ఉప్పల్ విజయపురి కాలనీలోని గోవర్ధన్ బ్యాట్మెంటన్ అకాడమీలో 2023 మేర బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మేర కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మేర బ్యాట్మెంటన్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా తన తరపున రూ 33 వేల రూపాయలను నగదు బహుమతిని అందజేస్తానని బండారి లక్ష్మారెడ్డి ప్రకటించారు. ఈ టోర్నమెంట్ లో 150 మంది బ్యాట్మెంటన్ క్రీడాకారులు జిల్లాల నుండి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గుడ్డేటి అరుణ్ కుమార్, కే రమేష్, కొవ్వూరి చంద్రకాంత్, ఎం శ్రావణ్ కుమార్, కర్నే ధరణి, పెండ్యాల గిరిధర్, జవహర్ నగర్ కార్పొరేటర్ మునిగల సతీష్ కుమార్ మేరు, తెలంగాణ మేరు జేఏసీ కో కన్వీనర్ సింగ్ విష్ణు మేరు, మేరు కవులు, కళాకారుల సంఘం కమిటీ సభ్యులు కొత్తకొండ కరుణాకర్, బీఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, రామ్ రెడ్డి, వినోద్ రెడ్డి, పంగ రాజేశ్వర్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, రమేష్, శ్రీనివాస్ చారి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బిజెపి ఉపాధ్యక్షుడిని పరామర్శించిన గడ్డం నాగరాజు



శంకరపట్నం సెప్టెంబర్ 02 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం అంబాలపూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిజెపి మండల ఉపాధ్యక్షులు కాంతల రాజిరెడ్డిని శనివారం బిజెపి నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం నాగరాజు పరామర్శించారు. రాజిరెడ్డి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎంపీటీసీ ఏనుగుల అనిల్, మండల ప్రధాన కార్యదర్శులు సంపత్, నరేందర్, పలకల రాజిరెడ్డి, రాజేందర, నరేష్, బిజిలి సారయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర అమృత వాటిక నిర్మాణానికి మట్టి సేకరణ



శంకరపట్నం సెప్టెంబర్ 02 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం మొలంగూర్ లో శనివారం బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి వెళ్ళి మట్టి సేకరించారు. నరేంద్ర మోడీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1 నుండి అక్టోబర్ 31 వరకు నిర్వహించే ఆజాదికా అమృత్ మహోత్సవలో మన దేశం మన మట్టి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామం నుండి మట్టిని సేకరించి, దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత వాటిక నిర్మాణానికి మట్టిని పంపించి పవిత్ర కార్యంలో పాలుపంచుకోవాలన్నారు.

## 18 సం.నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి



శంకరపట్నం సెప్టెంబర్ 02 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం, కొత్తగట్టు గ్రామలను అడిషనల్ కలెక్టర్, నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి లక్ష్మి కిరణ్ శనివారం సందర్శించారు. 2,3 తేదీలలో నిర్వహిస్తున్న ఓటరు సవరణ ప్రక్రియలో భాగంగా బిఎల్ఓలకు తగు సూచనలు చేశారు. ఓటర్ జాబితాలో తప్పులు దొర్లితే ఫామ్-8 ద్వారా సవరణలు చేయాలని, 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధతో వారి పేర్లను నమోదు చేసుకోవాలని బిఎల్ ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జోగినపల్లి అనుపమ, ఆర్.ఐ లక్ష్మారెడ్డి, బిఎల్వోలు ఆరేపల్లి సుమలత, సోనీ, కమల, పద్మ, ఇలియాస్ తధితరులు పాల్గొన్నారు .

## ఇంటింటికి బిఎస్పి గడపగడపకు ఆర్ఎస్పి



శంకరపట్నం సెప్టెంబర్ 02 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం గొల్లపల్లి, రాజాపూర్ గ్రామాలలో ఇంటింటికి బిఎస్పి గడపగడపకు ఆర్ఎస్పి అనే కార్యక్రమాన్ని బిఎస్పి మండలాధ్యక్షుడు దేవునూరి భాస్కర్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీఎస్పీ సీఎం అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జనాభా ప్రాతిపదికన బిసిలకు అధిక సీట్లు కేటాయిస్తున్న బిఎస్పి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

## ఢిల్లీలో పవిత్ర అమృత వాటికను నిర్మించడానికి మట్టి సేకరణ



మేడిపల్లి, సెప్టెంబర్ 3 (ప్రజా పాలన ప్రతినిధి):మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా రామంతాపూర్ గోకలే నగర్లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఆజాధీకా అమృత్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత వాటికను నిర్మించడానికి దేశంలో ప్రతి గ్రామాల నుండి మట్టి సేకరించి ఢిల్లీలో పవిత్ర అమృత వాటికకు పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్, ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి,సీనియర్ నాయకులు న్యాలకోండ సుమన్ రావు, రాజశేఖర్, షషి,శ్రీనివాస్,నోముల శాంతి కూమార్, అలయ అర్చకులు మానేరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొణిదెల పవన్ కళ్యాణ్ 52వ జన్మదిన శుభాకాంక్షలు వేడుకలు



ప్రజాపాలన రాజుపాలెం : రాజుపాలెం మండలంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట నరసయ్య గారి సారథ్యంలో, రంగ రంగ వైభవంగా జరిగినవి, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, శ్రీ బొర్రా వెంకట అప్పారావు గారు విచ్చేశారు, అదేవిధంగా, ఆర్ ఆర్ సెంటర్, రాజుపాలెం, పవన్ కళ్యాణ్ గారి 52 వ జన్మదిన శుభాకాంక్షలు భారీ కేక్. 52, కేజీల కేకు కట్ చేయటం జరిగినది, ఈ కార్యక్రమానికి, రాజుపాలెం మండల అధ్యక్షుడు తోడ నరసయ్య, సత్తెనపల్లి ఏడవ వార్డు కౌన్సిలర్ రంగశెట్టి సుమన్, జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ మెంబర్ కేశవ. రాజుపాలెం మండల ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు గారు,రాజుపాలెం మండల కార్యదర్శి పసుపులేటి వెంకటేశ్వర్లు గారు, రాజుపాలెం గ్రామ అధ్యక్షుడు కోటేశ్వరరావు,గోపి, తోట గోపి, తోట అనిల్,అనుపాలెం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు తోట లక్ష్మీనారాయణ, వీర్ల, బ్రహ్మేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, బాల, బాజీ, సుధాకర్, రఘు,జనసేన పార్టీ వీర మహిళలు, కార్యకర్తలు అభిమానులు వేలాదిలో పాల్గొన్నారు

## భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, ఎగుమతుల వృద్ధికి అమెజాన్ కార్యక్రమాలు



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి : 'భారత మార్కెట్లో వృద్ధి, దీర్ఘకాలిక సంభావ్యత, దేశంలోని మిలియన్ల మంది వినియోగదారులు, విక్రేతలకు సేవ చేసే అవకాశం గురించి మేం సంతోషిస్తున్నాం. 2030 నాటికి మా వ్యాపారాలన్నింట ిలో 15 బిలియన్ డాలర్ల మేర పెరుగుతున్న పెట్టుబడిని మేము ఇటీవల ప్రకటించాం. 21వ శతాబ్దంలో భారతదేశ వృద్ధిలో భాగస్వామిగా కొనసాగుతాం' అని అమెజాన్ యొక్క భావి కార్యక్రమాలను పంచుకుంటూ అమెజాన్ ఎస్వీపీ ఇండియా అండ్ ఎమర్జింగ్ మార్కెట్స్ అమిత్ అగర్వాల్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన అమెజాన్ సంభవ్ సదస్సు యొక్క నాల్గవ ఎడిషన్‌లో ఆయన ఈ విశేషాలను వెల్లడించారు. డిజిటల్ ఇండియా కోసం అనంతమైన అవకాశాలను అన్‌లాక్ చేయడానికి ఉత్తమ మార్గాలపై ఉత్తేజపరిచే చర్చల కోసం విధాన రూపకర్తలు, ప్రముఖ పరిశ్రమ నాయకులు, స్టార్టప్‌లు, అమెజాన్ నాయకత్వాన్ని ఒకచోట చేర్చి అమెజాన్ హోస్ట్ చేసే వార్షిక ఆలోచనా నాయకత్వ సదస్సు అమెజాన్ సంభవ్ అని ఆయన వివరించారు.

## సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి జగన్ కృషి స్ఫూర్తిదాయకం: వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్

చీరాల, సెప్టెంబర్ 03, ప్రజాపాలన : అవినీతి రహిత పాలనలో భాగంగా, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ అందాలని, ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. చీరాల మండలంలో నూతనంగా మంజూరు కాబడిన 282 పింఛన్లను, మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో, ఎంపిడిఓ నేతాజీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో, వైస్సార్సీపీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్



ముఖ్యఅతిథిగా పాల్గొని, లబ్దిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.నేతాజీ, అర్బన్ ఫైనాన్సు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్, మాజీ ఎం.పి.పి గవిని శ్రీనివాసులు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి, మాజీ వైస్ ఎం.పి.పి.నాదెండ్ల కోటేశ్వరరావు, ఆసోది అంకాళ రెడ్డి, పృథ్వి ధనుంజయ, బిట్రా శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయునిగా డాక్టర్ రవిబాబు



వేటపాలెం, సెప్టెంబర్ 03, ప్రజాపాలన : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయునిగా, పట్టభద్రుల సంఘ సభ్యులైన, వ్యవసాయ యూనివ ర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రవిబాబు ఎంపిక కావటం పట్ల, పట్టభ ద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు హర్షం వ్యక్తం చేసి, రవి బాబు కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టభద్రుల సంఘం సభ్యులు, విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి, జ్యోతిర్మయి దేవాంగ సమాఖ్య ఫౌండర్ జనరల్ సెక్రెటరీ, ప్రస్తుత సంఘ అధ్యక్షులుగా డాక్టర్ రవిబాబు చేస్తున్న సేవలు ప్రశంస నీయమన్నారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకై, ఉపాధ్యాయునిగా నిరంతరం కృషి చేస్తూనే, సమాజ సేవలోనూ,ముందంజలో ఉంటారని,అటు వంటి వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుడిగా, ఎంపిక చేయుట హర్షించదగ్గ విషయమని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంఘం సెక్రెటరీ సంకర ప్రసాదు ఉపాధ్యక్షులు బుర్ర సాంబశివరావు, పరమేశం, డాక్టర్ నాగ భూషణం, డాక్టర్ రాంప్రసాద్, మద్దాల సతీష్ తదితరులు, రవిబాబుకి అభినందనలు తెలియజేశారు.

## ప్రజా రాజకీయ కూటమి ఆవిర్భావ రాష్ట్ర సదస్సు



ప్రజా పాలన ప్రతినిధి : విజయవాడ గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయం ప్రజా రాజకీయ కూటమి ఆవిర్భావ రాష్ట్ర సదస్సు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి నమ్మి అప్పారావు యాదవ్ మాట్లాడుతు జరుగుతున్న పరిణామాలు చూస్తున్నాం దోపిడీ వ్యవస్థ ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతూ మనల్ని దోచుకుంటున్నారు స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంకా తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉ ండడానికి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు ఉన్నాయన్నారు ఆనాడు పాలకులు ఎవరైతే వాగ్దానాలు చేశారు అవి అన్ని మర్చిపోయి సంపన్నులను మరింత సంపన్నులుగా తయారు చేస్తున్నారని ఈ విధానాన్ని అరికట్టాలని అనేక సంఘాలు భారతదేశంలో ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్లో విజయవాడ నగరంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలు కుల సంఘాలు మత సంఘాలు అనేకం ఏర్పడ్డాయి కులం ఉండొచ్చు కులతత్వం ఉ ండకూడదు మతం ఉండొచ్చు మతతత్వం ఉండకూడదు ప్రస్తుత పాలక ప్రతిపక్ష పార్టీలకు ఎవరికి ఓటు వేసిన అది మనం బిజెపి ఎన్ డి ఏ కూటమి కి వేసినట్టేనని ఆయన అంటూ పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కొత్త రాజకీయ పార్టీగా అవతరించబోతుందని ఇప్పటికే రాష్ట్ర మొత్తం విస్తృత కమిటీలు వేయడం జరిగిందని ఎలక్షన్ నాటికి అన్ని జిల్లాల నుంచి మరియు అన్ని నియోజకవర్గాల నుంచి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు ప్రజా రాజకీయ శక్తులన్నీ బలపరచాలని కోరుతున్నానని సభలో ప్రకటించారుఈ సమావేశానికి సభాధ్యక్షులు కాటం నాగభూషణం సమావేశంలో పాల్గొన్న సభ్యులు నమ్మి అప్పారావుకెయంఏ సుభాన్ మన్నవ హరిప్రసాద్మరీదు ప్రసాద్ బాబుఅకురాతి మురళీకృష్ణ మేళం భాగ్యరావురేఖా మల్లికార్జున రావుప్రత్యూష సుబ్బారావుఅంజయ్య డానీ ఫ్రిజ్ కైపు రామాంజనేయులు మేకా వెంకటేశ్వరరావు ఎస్ ఎస్ సి బోస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## చిక్కం రమేష్‌కు అభినందన



గోకవరం సెప్టెంబర్ 3 ప్రజా పాలన:మండలం రంప యర్రంపాలెం పంచాయితీ పెంటపల్లి గ్రామమునకు చెందిన కె. రామలింగేశ్వర రావు కు ప్రభుత్వ పాలనా శాస్త్రం నందు "గవర్నన్స్ ఆఫ్ నేషనల్ రూరల్ హెల్త్ మిషన్: ఎస్టడీ ఆన్ ది రోల్ ఆఫ్ ఆశ ఇన్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ రూరల్ హెల్త్ మిషన్ ఇన్ ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్" అనే పరిశోధనా అంశమునకు డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వారు డాక్టరేట్(పి. హెచ్. డి.)ప్రధానం చేసినారు పెంటపల్లి నుంచి (పి,హెచ్. డి) తీసుకున్న రామలింగేశ్వరావు ను ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు పాటి రాజా, పేదిరెడ్ల రాజు,ట్రస్ట్ ప్రెసిడెంట్ కాకర విష్ణు,వైస్ ప్రెసడెంట్ చిక్కం రమేష్ .ట్రస్ట్ తరుపున అభినందించారు. రంప యర్రంపాలెం పంచాయితీ పెంటపల్లి గ్రామమునకు ఆదర్శంగా ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## ఓటర్లంతా అప్రమత్తంగా ఉండాలి

### నియోజకవర్గవిస్తృత పర్యటనలో ఎమ్మెల్యే ఏలూరి

### ప్రజలు సంయమనం పాటించాలి

### 10వ తేదీన చిన్నగంజాంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

### ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

### నాయకులు సమిష్టిగా పని చేయాలి

పర్చూరు, సెప్టెంబర్ 03, ప్రజాపాలన : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ప్రజలంతా ఓట్ల పట్ల



అప్రమత్తంగా ఉండాలని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మె ల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఏలూరి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. మార్టూరు, చిన్నగంజాం, యద్దనపూడి మండలాల్లో పలు శుభకార్యాలకు హాజ రయ్యారు. నూతన దంపతు లకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురిని పరామర్శించి ధైర్యం కల్పించారు. శ్రీ సత్య నారాయణ స్వామి వ్రతం, వేడుకలకు హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నగంజాం మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో పలు అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడు తూ, దొంగ ఓట్ల పేరుతో ప్రశాం తంగా ఉన్న పర్చూరులో, అల జడి సృష్టించేందుకు బల్క్ లో ఫాం 7 దరఖాస్తులు చేశారన్నా రు.రాజకీయ లబ్ధి కోసం, వైసీపీ వ్యతిరేక ఓట్లను తొలగించడ మే లక్ష్యంగా,అక్రమ మార్గాలకు తెరలేపారని మండిపడ్డారు. అధికార బలం ఉపయోగించి, ప్రశ్నించిన వారిని అణగదొక్కా లని, కుట్రలకు పాల్పడుతున్నా రని విమర్శించారు. ఎన్నికల సంఘ నిబంధనల మేరకు, అర్హుల ఓట్లు తొలగించడం సాధ్యం కాదన్నారు.స్వార్థ ప్రయోజనాల కోసం, రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం, ప్రజల మధ్య విద్వేషపూరిత వాతావరణం సృష్టించాలని, చూడటం అవివేకం అన్నారు. ఆలోచన పరులైన పర్చూరు ప్రజలు, ఎలాంటి గొడవలకు తావు లేకుండా, సంయమనం పాటించాలని కోరారు. చిన్నగం జాం మండల కేంద్రంలో,ఈ నెల 10న నిర్వహించనున్న ఉ చిత మెగా కంటి వైద్య శిబిరాన్ని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.పేదలకు సేవ చేయాలనే తలంపుతో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలం దరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరా రు.కార్యక్రమంలో చిన్నగంజాం మండల అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు పొద వీరయ్య, అబ్దుల్ కలాం ఆజాద్, చిన్నగంజాం సర్పంచ్ రాయిని ఆత్మ రావ్, ఉప సర్పంచ్ చెరుకూరి రాఘ వయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పర్వత రెడ్డి సత్యం, సందు శ్రీను, సర్పంచులు శ్రీనివాసరావు, సత్యనారాయణ, నాయకులు రాజా, వెంకయ్య, భాస్కర్ రెడ్డి, పిచ్చయ్య, జాలీ రామిరెడ్డి, నాగరాజు, గోపాలం, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పిలుపుపై మట్టి సేకరణ కార్యక్రమం




మచిలీపట్నం టౌన్ సెప్టెంబర్ 03 ప్రజాపాలన : భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ సోడిశెట్టి బాలాజీ మండల అధ్యక్షులు వేములపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో నా భూమి నా దేశం కార్యక్రమం లో భాగంగా పెద్దకరగ్రహారం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద నుండి మట్టి సేకరణ చేసి గ్రామంలో ప్రతి ఇంటి వద్ద చిటికెడు మట్టిని సేకరించి ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని అమృతవనం లో ఈ మట్టిని ఉపయోగించి ఈ దేశానికి స్ఫూర్తిగా నిలిచే విధంగా కార్యక్రమం చేపట్టాలని ప్రధాన మంత్రి గారు పిలుపునిచ్చిన మీదట పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పార్టీ నాయకులు పెద్దలు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు పంతం వెంకట గజేంద్ర రావు జిల్లా ఉపాధ్యక్షులు తోట రంగనాథరావు జిల్లా నాయకులు చలమలశెట్టి రామకృష్ణ దూళిపాల శ్రీరామ చంద్ర మూర్తి వీరమల్లు అంజనదేవి సూరిశెట్టి హరికృష్ణ వెనుక సుబ్బారావు మట్ట విజయ్ నందిగం రామకృష్ణ కొండ ఫరీద్ మట్టా నాగరాజు ముమ్మిడి శంకర్ ఘంటసాల శ్రీరామ చంద్రమూర్తి గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ మీరే రావాలి సారూ....

### వేదవ్యాస్ ను కోరిన ఇంతేరు వాసులు



పెడన సెప్టెంబర్ 03 ప్రజాపాలన :నరసప్ప చెరువుమా ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన మీరు మళ్ళీ రావాలి.. మీకోసం మేము ఎదురు చూస్తున్నాము సారూ....అని ఇంతేరు గ్రామ ప్రజలు బూరగడ్డ వేదవ్యాస్ ను అభ్యర్థించారు. ఆదివారం నాడు పెడన మండలం నరసప్ప చెరువు గ్రామంలో జరిగిన ఉక కార్యక్రమంలో ఇంతేరు ప్రజలు వ్యాస్ ను కలిశారు. వీరంతా యువకులు కావడం గమనార్హం.ఈ సందర్భంగా వారు వ్యాస్ శాసన సభ్యునిగా ఉండగా చేసిన అభివృద్ధి ని జ్ఞప్తికి తెచ్చుకున్నారు. కృత్తివెన్ను మండలంలో అయన జరిపిన అభివృద్ధి మరచిపోలేమన్నారు. మళ్ళీ మీరు ఎమ్మెల్యేగా వస్తే చూడాలని ఉందని ఇంతేరు గ్రామస్థులు ఆకాంక్షించారు. తనపట్ల వారు చూపిన అభిమానానికి వ్యాస్ కృతజ్ఞతలు చెప్పారు.ఈసందర్భంగా ఇంతేరు గ్రామస్థులు వ్యాస్ తో ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బూరగడ్డ శ్రీకుమార్ అడపాల లక్ష్మణ స్వామి కూడా పాల్గొన్నారు.

## పల్లెల్లో ఆధ్యాత్మిక వాతావరణం



తిరుపతి జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం, సెప్టెంబర్ 03 ( ప్రజాపాలన న్యూస్): పల్లెల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని ఉంటుందని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. ప్రతి పల్లెలో రామాలయాల నిర్మాణంతో ఆ వాతావరణం మరింత పెంపునకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. చిన్నగొట్టిగల్లు మండలం టి.చట్టేవారి పాలెం పంచాయతీ, నలపరెడ్డిగారిపల్లె రామాలయానికి శ్రీ సీతా రాముల సమేత లక్ష్మణ, ఆంజనేయ స్వామి పంచలోహ విగ్రహాలను తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సొంత నిధులతో స్వయంగా తయారు చేయించి అందజేశారు. ఆదివారం తుమ్మల గుంట నివాసం వద్ద ఈ విగ్రహాలను ఆలయ నిర్వాహకులకు అందించారు. ఇటీవల గ్రామంలో చేపట్టిన మహా పాదయాత్ర కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం మోహిత్ రెడ్డి విపంచలోహ విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మెన్ మాట్లాడుతూ.. సంస్కృతి, సాంప్రదాయాలకు పల్లెలు పట్టుకొమ్మలుగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతి గ్రామ ప్రజలందరూ సమూహంగా ఏర్పాటై నిర్వహించుకునే వేడుకల్లో శ్రీరామ భజనలు, సీతారామ కళ్యాణం, పట్టాభిషేకం వంటివి ఉంటాయన్నారు. నలపరెడ్డిగారిపల్లె ప్రజలు కలిసికట్టుగా నూతనంగా రామాలయం నిర్మించుకోవడం పట్ల అభినందనలు తెలియజేశారు. సోమవారం ఆలయ ప్రారంభోత్సవానికి తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని నిర్వహకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చిన్నగొట్టిగల్లు మండల జెడ్పీటీసీ స్వరూపమహేంద్రరెడ్డి, ఇతర నాయకులు మనోహర్, భాను ప్రకాష్ రెడ్డి, శంకర్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సచివాలయం కన్వీనర్ రఘునాధ, బాల సుబ్రహ్మణ్యం, మునిరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ హై వోల్టేజ్ యాక్షన్.. నీళ్ళల్లో అన్ని రోజులా?



జూనియర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో దేవర మూవీ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా మూవీగా ఈ సినిమాని నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తూ ఉండగా, సైఫ్ అలీఖాన్ పవర్ ఫుల్ ప్రతినాయకుడిగా చిత్రంలో కనిపిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కొత్త షెడ్యూల్ ని కొరటాల శివ మళ్ళీ స్టార్ట్ చేశారు. ప్రారంభం నుంచి కొరటాల శివ ఎక్కువగా యాక్షన్ సీక్వెన్స్ కంప్లీట్ చేయడంపైన ఫోకస్ పెట్టారు. అందులో భాగంగా మొదటి షెడ్యూల్ లోనే షిప్ ఫైట్ ని చిత్రీకరించారు. తాజాగా సినిమాలో కీలకంగా ఉండే మరో భారీ యాక్షన్ సీక్వెన్స్ ని స్టార్ట్ చేశారంట. పూర్తిగా వాటర్ లో సాగే ఈ ఫైట్ సీక్వెన్స్ మూవీ మొత్తానికి హైలైట్ గా ఉంటుందంట. యాక్షన్ కొరియోగ్రఫర్ కింగ్ సోలొమన్ ఈ సీక్వెన్స్ ని డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ వాటర్ ఫైట్ సీన్ ని ఏకంగా 20 రోజుల పాటు తెరకెక్కించనున్నారంట. పెర్ఫెక్షన్ కోసం తారక్ కూడా ఇప్పటికే నిపుణులైన వారి నుంచి మూడు రోజుల పాటు శిక్షణ కూడా తీసుకుంటున్నాడంట. ఆ తరువాత ఈ యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్ స్టార్ట్ చేస్తారంట. ప్రస్తుతం ఈ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మొత్తానికి జూనియర్ ఎన్టీఆర్ ఏకంగా 20 రోజుల పాటు దేవర మూవీ కోసం వాటర్ లోనే ఎక్కువ టైం స్పెండ్ చేయాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఇప్పటికే దేవర సినిమాపై ఎక్స్ పెక్టేషన్స్ పీక్ లో ఉన్నాయి. నవంబర్ ఆఖరుకి మూవీ షూటింగ్ కి గుమ్మడికాయ కొట్టేసి పోస్ట్ ప్రొడక్షన్ కి వెళ్లిపోవాలని కొరటాల ప్లాన్ చేస్తున్నారు. నెక్స్ట్ హిందీలో వార్ 2 సినిమా షూటింగ్ లో తారక్ జాయిన్ అవ్వాల్సి ఉంటుంది. అది పూర్తిచేసుకొని వచ్చే ఏడాది ప్రశాంత్ నీల్ సినిమాని సెట్స్ పైకి తీసుకొని వెళ్ళాలి. ఇలా వరుసగా పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ పెట్టుకోవడం వలన దేవరపైన తారక్ ప్రస్తుతం పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టారు. ఈ చిత్రంతో సోలోగా పాన్ ఇండియా స్థాయిలో బ్లాక్ బస్టర్ కొట్టి తన బ్రాండ్ ని ఎస్టాబ్లిష్ చేసుకోవాలని జూనియర్ ఎన్టీఆర్ భావిస్తున్నారు.

## రానా దగ్గుబాటి కెరీర్‌లో తెలివైన పెట్టుబడి?



కామిక్స్ చదివేందుకు పిల్లలు అమితంగా ఇష్టపడతారు. అందరిలానే చిన్న పిల్లాడిగా ఉన్నప్పుడే రానా దగ్గుబాటి కామిక్ కథల్ని విపరీతంగా ఇష్టపడ్డాడు. బడికి వెళ్లే రోజుల్లోనే అమర్ చిత్ర కథలోని కథలతో రానా జీవించాడు. అతడి అభిరుచి ఇప్పుడు తెలివైన పెట్టుబడులు పెట్టే దిశగా ప్రేరేపించింది. అతడు ప్రతిష్ఠాత్మక కామిక్ అమర్ చిత్ర కథ టైటిళ్లకు హక్కుదారు అయ్యాడు. అంతేకాదు.. ఇప్పుడు అమర్ చిత్ర కథ, హిరణ్యకశిప వంటి కథలను వెండితెరకెక్కించేందుకు నిర్మాతగా నటుడిగా తనవంతు కృషి చేస్తున్నారు. నిజానికి పాత రోజుల్లో హిరణ్యకశిపునిపై సినిమాలు తెరకెక్కి విజయం సాధించాయి. భక్త ప్రహ్లాద చిత్రం తెలుగు సినిమా హిస్టరీలో అత్యంత భారీ విజయం సాధించిన సినిమా. రాక్షసరాజు అంతానికి కారకుడయ్యే విష్ణు భక్తుడైన భక్తప్రహ్లాదుని కథను తెరపై నాటి ప్రజలు వీక్షించి ఆనందించారు. కానీ నేటితరానికి ఇవి అందుబాటులో ఉన్నాయా? అంటే ఇప్పటికీ తెలుగు యువతకు యూట్యూబ్ మాధ్యమంలో ఈ సినిమాని వీక్షించే సౌలభ్యం ఉంది. కానీ ఇప్పుడు కాన్వాస్ వేరు. బడ్జెట్లు వేరు. విజువల్ మాయాజాలం వేరు. నేటి స్కేల్ లో చూపిస్తేనే ఇప్పటి తరానికి ఈ కథలు గొప్పగా ఎక్కుతాయి అనడంలో ఎలాంటి సందేహాలు లేవు. ఇప్పుడు నిర్మాతగా రానా దగ్గుబాటి ఆలోచిస్తున్నది కూడా ఇదే. మారిన కాన్వాసులో ఇలాంటి సినిమాని పెద్ద తెరపై చూడాలన్న తపనను పెంచేందుకు ఇప్పుడు దగ్గుబాటి రానా చేస్తున్న కృషిని ప్రశంసించి తీరాలి. అతడు ఇప్పుడు అమర్ చిత్రకథను పాన్ ఇండియా లేదా పాన్ వరల్డ్ కేటగిరీలో అన్ని భాషల్లో ప్రజలందరికీ చూపించేలా అత్యంత భారీగా నిర్మించాలని, ఒక డిసి కామిక్స్ రేంజులో ఆవిష్కరించాలని కలలు గంటున్నాడు. దానికోసం పని కూడా ఎప్పుడో మొదలు పెట్టేశాడు. త్రివిక్రమ్ లాంటి ప్రముఖ దర్శకరచయిత సహకారంతో హిరణ్య కశిప కథను తీర్చిదిద్దుతున్న రానా, వరుసగా ఈ సిరీస్ లో సినిమాలు తీయాలని భావిస్తున్నారు. రానా దగ్గుబాటి తాజా ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ– ఈ కామిక్స్ చదవడం మా అమ్మ నుండి నాకు వారసత్వంగా వచ్చినప్పటికి నేను చాలా చిన్నవాడిని. నేను ఆ కథలతో జీవించాను. ఈ కథలన్నీ ఎంతో గొప్పగా ఉన్నాయి. ఇప్పుడు నటుడిగా చిత్రనిర్మాతగా నన్ను ప్రేరేపించాయి అని చెప్పారు. అమర్ చిత్ర కథ గురించి తెలిసిన భారతీయేతరుల సంఖ్య ఆకర్షిస్తోంది. కథలు ఎల్లప్పుడూ ప్రజలను ఏకం చేస్తూనే ఉంటాయని నేను భావిస్తున్నాను. మనం ఏ సంస్కృతి ఏ భాష నుండి వచ్చామన్నది ముఖ్యం కాదు. మనమంతా రాష్ట్రాలు.. భాషల వారీగా విభజించబడ్డాం. కానీ కళ మనల్ని ఏకం చేస్తుంది అని రానా చెప్పాడు. శాన్ డియాగో కామిక్–కాన్ లో ప్రతిష్టాత్మకమైన హిరణ్యకశిప కాన్సెప్ట్ టీజర్‌ను ఆవిష్కరించినప్పుడు అమర్ చిత్ర కథ కామిక్స్‌పైనా భారతీయేతర ప్రేక్షకులు చూపించిన ఆసక్తి మంచి ఆశ్చర్యాన్ని కలిగించిందని అన్నారు. పౌరాణిక–చారిత్రక కథలను సినిమాల కోసం స్వీకరించే ఆలోచన ఎల్లప్పుడూ తనకు ఆసక్తిని కలిగిస్తుందని రానా అన్నారు. కానీ రాజమౌళి రెండు భాగాల యాక్షన్ ఎపిక్ బాహుబలిలో నటించాక.. అది చివరకు హిరణ్యకశ్యప్ ని తెరకెక్కించగలమనే విశ్వాసాన్ని ఇచ్చింది. బాహుబలి తర్వాత ఎలాంటి సినిమాలు తీయాలో ఏది అవసరమో మాకు అర్థమైంది. ACK అనేది నా సహజ ఎంపిక. ఎందుకంటే ఇది నాకు చిన్నప్పుడే తెలుసు. ఈ కథలన్నీ యువ ప్రపంచంలోకి తిరిగి రావడానికి ఒక మంచి మార్గం కావాలి.. అన్నారు. ప్రహ్లాదుడు – రాక్షస రాజు హిరణ్యకశ్యపు కథను వివరించిన 1967 తెలుగు చిత్రం భక్త ప్రహ్లాద%ను ఉదహరిస్తూ.. దగ్గుబాటి రానా ఈ చిత్రం దక్షిణ భారతదేశంలో పాపులరైందని, కొత్త వెర్షన్‌తో కథను మరింత ఎక్కువ మంది ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాలనే ఆలోచనలో ఉందని తెలిపారు. విశ్వంలోని కొన్ని కథల్లో ఇది ఒకటి. ఇది తండ్రి కొడుకుల కథ. ఈ కథ ఎంపిక సరైనదని మేము భావించాము అన్నారు.

## యూఎస్ లో రికార్డు మైల్ స్టోన్ అనుకున్న "ఖుషి"





యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విజయ్ దేవరకొండ హీరోగా స్టార్ హీరోయిన్ సమంత హీరోయిన్ గా దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన బ్యూటిఫుల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రమే "ఖుషి". మరి డీసెంట్ బజ్ నడుమ రిలీజ్ కి వచ్చిన ఈ చిత్రం యూఎస్ సహా తెలుగు స్టేట్స్ లో అదిరే వసూళ్ళని రాబట్టి ట్రేడ్ వర్గాలకి షాకిచ్చింది. ఇక యూఎస్ లో అయితే అదిరిపోయే రన్ ని కొనసాగిస్తూ చాలా ఫాస్ట్ గా రికార్డు మైల్ స్టోన్ 1 మిలియన్ డాలర్స్ క్లబ్ లో చేరిపోయింది అని కన్ఫర్మ్ అయ్యింది. దీనితో వీకెండ్ కంప్లీట్ కాకుండానే సినిమా ఈ రేంజ్ పెర్ఫామెన్స్ ని కనబరచడం విశేషం. ఇక ఈ చిత్రానికి హీషం అబ్దుల్ వచ్చాడు సంగీతం అందించగా మురళి శర్మ, రోహిణి తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. అలాగే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించిన ఈ చిత్రం పాన్ ఇండియా రిలీజ్ కి వచ్చింది.

## బుక్ మై షో లో "పఠాన్" రికార్డ్ బ్రేక్ చేసిన "జైలర్"

కోలీవుడ్ తలైవర్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ కాంబినేషన్ లో తెరకెక్కించిన భారీ హిట్ చిత్రం "జైలర్" హవా అయితే థియేటర్స్ లో ఇంకా నడుస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రం నెలకొల్పిన ఎన్నో రికార్డ్స్ లో లేటెస్ట్ గా ఈ ఏడాదికి ఇండియన్ సినిమా దగ్గర బిగ్గెస్ట్ హిట్ అయినటివంటి చిత్రం షారుఖ్ ఖాన్ "పఠాన్" రికార్డుని కూడా బ్రేక్ చేసినట్టుగా తెలుస్తుంది. మరి బుక్ మై షో లో అయితే పఠాన్ ఫుల్ రన్ లో 9.3 మిలియన్ టికెట్స్ అమ్ముడుపోగా జైలర్ కి కేవలం ఈ 25 రోజుల్లోనే 9.4 మిలియన్ టికెట్స్ అమ్ముడుపోయాయట. అంతే కాకుండా అందులో వోటింగ్స్ పరంగా కూడా జైలర్ పఠాన్ ని క్రాస్ చేసింది అని తెలుస్తుంది. దీనితో మొత్తానికి అయితే జైలర్ హవా ఇండియన్ సినిమా దగ్గర ఏ లెవెల్లో ఉందో అర్థం చేసుకోవచ్చు.




## ఆ హిట్టు మూవీ ప్రభాస్ చేయాల్సింది




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ గా తిరుగులేని ఇమేజ్ తో దూసుకుపోతున్నారు. అతని డిజాస్టర్ మూవీ కూడా వందల కోట్ల కలెక్షన్స్ ని కొల్లగొడుతోంది. ప్రస్తుతం సలార్, కల్కి 2898 ఏడీ సినిమాలు ఇండియాలోనే హ్యూజ్ బజ్ ఉన్న మూవీస్ గా ఉన్నాయి. ఆదిపురుష్ లాంటి డిజాస్టర్ కూడా ఏకంగా 350 కోట్ల వరకు కలెక్షన్స్ ని రాబట్టింది. బాహుబలి కంటే ముందు ప్రభాస్ చేసిన మిర్చి మూవీ కూడా సూపర్ హిట్ అయ్యింది. బాహుబలి మూవీ 2015లో రిలీజ్ అయ్యింది. అదే ఏడాది తమిళంలో జయం రవి తని ఒరువన్ సినిమా కూడా రిలీజ్ అయ్యి సూపర్ హిట్ అయ్యింది. మోహన్ రాజా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం జయం రవి ఇమేజ్ ని అమాంతం పెంచేసింది. నిజానికి ఈ మూవీ కథని మోహన్ రాజా ప్రభాస్ ని దృష్టిలో ఉంచుకొని సిద్ధం చేసారంట. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. తని ఒరువన్ స్టోరీని ముందుగా ప్రభాస్ కి నేరేట్ చేయడం జరిగిందంట. అయితే ప్రభాస్ ఆ సమయంలో లవ్ స్టోరీ చేసే ఉద్దేశ్యంతో ఉన్నట్లు చెప్పారంట. దీంతో ప్రభాస్ తో పట్టాలు ఎక్కాల్సిన ఆ ప్రాజెక్ట్ కాస్త జయం రవి చేతికి వెళ్ళింది. దాంతో అతను బ్లాక్ బస్టర్ హిట్ ని తన ఖాతాలో వేసుకున్నారు. తరువాత ఇదే స్టోరీని తెలుగులో సురేందర్ రెడ్డి దర్శకత్వంలో రామ్ చరణ్ చేశారు. రంగస్థలం మూవీ తర్వాత రామ్ చరణ్ ధృవ టైటిల్ తో తని ఒరువన్ రీమేక్ చేసి సూపర్ హిట్ కొట్టారు. అలా ప్రభాస్ బ్లాక్ బస్టర్ మూవీ మిస్ చేసుకోవడమే కాకుండా ఇద్దరు హీరోలు ఆ స్టోరీతో రెండు బ్లాక్ బస్టర్ హిట్స్ ని సొంతం చేసుకోవ డానికి కారణం అయ్యారు. ఇది నిజంగా విశేషమని చెప్పాలి. ధృవ మూవీ తర్వాత రామ్ చరణ్ ఆర్ఆర్ఆర్ సినిమాని స్టార్ట్ చేసి ఇప్పుడు గ్లోబల్ స్టార్ గా తనకంటూ బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. తని ఒరు వన్ మూవీ మిస్ చేసుకున్న బాహు బలితో పాన్ ఇండియా స్టార్ గా ప్రభాస్ తనని తాను షోకేస్ చేసుకున్నారు.

## "ఓజి" లవర్స్ కి మ్యూజికల్ బ్లాస్ట్!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ప్రియాంక మోహన్ హీరోయిన్ గా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన లేటెస్ట్ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం "ఓజి" కోసం అందరికీ తెలిసిందే. మరి నిన్న పవన్ బర్త్ డే కానుకగా ఓ క్రేజీ గ్లింప్స్ ని మేకర్స్ రిలీజ్ చేయగా దీనికి మాసివ్ రెస్పాన్స్ ఫ్యాన్స్ నుంచి వచ్చింది. అలాగే ఇందులో సంగీత దర్శకుడు థమన్ ఇచ్చిన స్కోర్ కి సాలిడ్ రెస్పాన్స్ రాగా అంతా ఈ స్పెషల్ ట్రాక్ కోసం సోనీ మ్యూజిక్ వారిని డిమాండ్ చేశారు. మరి దీనికి అయితే వారు ఈరోజు ఈ సాలిడ్ మ్యూజిక్ బ్లాస్ట్ ని అందిస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. దీనితో ఈ ట్రాక్ ఇప్పుడు ఫ్యాన్స్ మ్యూజిక్ లవర్స్ ప్లే లిస్ట్ ని రూల్ చెయ్యడానికి వస్తుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి డివివి ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తుండగా మేకర్స్ పాన్ ఇండియా రిలీజ్ గా ఈ సినిమాని తీసుకొస్తున్నారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989